జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 24 ఆగస్టు 2025 పేజీలు : 10



2 లో..

## ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

### కుటుంబ నియంత్రణ పట్ల
# అవగాహన కల్పించాలి
### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ ఆగస్టు 23(ప్రజాజ్యోతి ప్రతినిధి):

గ్రామీణ ప్రాంత ప్రజలలో కుటుంబ నియంత్రణ పట్ల అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా, దేవరకొండ డివిజన్ పరిధిలోని దేవరకొండ మండలం, బొడ్డుపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి రిజిస్టర్, ఏఎన్ సీ, ఈడిడి, హై రిస్క్ రిజిస్టర్లు, ఐరన్ ఫోలిక్ మాత్రల పంపిణీ, డెలివరీలు, సీజనల్ వ్యాధుల వివరాలను పరిశీలించడమే కాకుండా డాక్టర్ తో అడిగి తెలుసుకున్నారు. కాగా శనివారం 65 మంది ఔట్ పేషెంట్లు పి హెచ్ సి కి వచ్చారు. సీజనల్ వ్యాధులతో వస్తున్న వారి వివరాలను డాక్టర్ విజయతో అడిగి తెలుసుకున్నారు. పి హెచ్ సి ల ద్వారా సాధారణ ప్రసవాలు అయ్యేలా చూడాలని చెప్పారు. గర్భిణీ స్త్రీలు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడమే కాకుండా, పౌష్టికాహారం తీసుకునేలా చూడాలన్నారు. ఈ డి డి క్యాలెండర్ ను తు. చ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. దేవరకొండ లాంటి మారుమూల గిరిజన ...మిగతా 2లో



2

## పేదింటి కుటుంబ పెద్ద మరణిస్తే ప్రభుత్వం నుంచి 20 వేల ఆర్థిక సహాయం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



2 లో..

## శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ వేడుకలు జరుపుకోవాలి

నియోజకవర్గంలో త్వరలో జరగనున్న గణేశ్?ఉత్సవాలు,మిలాద్?ఉన్?నబీ వేడుకలను ప్రజలు శాంతియుత, స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సూచిం చారు. శనివారం మిర్యాలగూడ పట్ట ణంలోని ఐఎంఐ భవనంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గణేశ్ ఉత్సవాలపై శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు.

## పేదలకు అండగా.. సీఎం రిలీఫ్ ఫండ్ –
### ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



మిర్యాలగూడ, ఆగస్టు 23,(ప్రజాజ్యోతి)

: ఆపదలో ఉన్న పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉంటుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. శనివారం స్థానిక క్యాంప్ కా ర్యాలయంలో మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డి గూడెం గ్రామానికి చెందిన తెల్లబోయిన రాములమ్మకు సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేశారు. ఇప్పటికే నియోజకవర్గం లో వందలాది పేదలకు మందికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం జరిగింది అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, తిప్పన రవీందర్ రెడ్డి, మంద సైదులు పాల్గొన్నారు.



11 లో..

## సాగర్ ప్రాజెక్టుకు భారీగా పరుగులు తీస్తున్న కృష్ణమ్మ



# వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్
వినాయక చవితి ఉత్సవాలకు జిల్లాలో డి.జె ఏర్పాటుకు అనుమతులు లేవు



11 లో..

# కుటుంబ నియంత్రణ పట్ల అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాలలో ప్రజలు అవగాహన లోపంవల్ల కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించరని, అందువల్ల వారికి కుటుంబ నియంత్రణ పద్ధతుల పై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం ముదిగొండ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల రెసిడెన్సియల్ పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, డైనింగ్ లను పరిశీలించగా, కిచెన్ లో నుండి వెళ్లే వృధా నీరు ఓపెన్ డ్రైనేజీ ఉండడం, అంతేకాక వాష్ రూమ్ ల ద్వారా బయటకు వెళ్లే మురుగునీరు ఓపెన్ డ్రైనేజీ ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఓపెన్ డ్రైనేజ్ వల్ల విద్యార్థులకు ఇబ్బంది కలాగాకుండా చూడాలని ప్రిన్సిపల్ హనుమ కుమారిని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖతా ముఖి మాట్లాడుతూ చరిత్ర ,భౌగోళిక శాస్త్రం, జనరల్ నాలెడ్జి సబ్జెక్టులపై పలు విషయాలను అడిగి సమాధానాలను రాబట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినిలకు చాక్లెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్ డివో రమణారెడ్డి పాల్గొన్నారు.





## ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**విద్యార్థినిలతో మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్**

**జీవితం లో ఎంచుకున్న లక్ష్యాన్ని చేదించాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట కలెక్టరేట్,ఆగస్టు 23(ప్రజాజ్యోతి):**

శనివారం ఆయన సూర్యాపేట పట్టణం లోని మహాత్మా జ్యోతి బాపూలే బి సి వెల్ఫేర్ రెసిడెన్సీ యల్ పాఠశాల,కళాశాలను ఆకస్మిఖంగా విద్యార్థిని లతో కలిసి మధ్యాహ్నంభోజనం చేశారు. కలెక్టర్ విద్యార్థినీలతో భోజనం చేస్తూ చదువు,ఇతర అంశాలపై అభిప్రాయాలు,తల్లిదండ్రుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి డిగ్రీ రెండవ సంవత్సరం విద్యార్థినిలతో మాట్లాడుతూ జీవితంలో ఏం అవ్వాలనుకుంటున్నారని? ప్రశ్నించారు.అవినీతి రహిత సమాజాన్ని రూపొందించేందుకు సివిల్స్,గ్రూప్స్ పరీక్షలు రాసి ప్రభుత్వ అధికారులమవుతామని, డాక్టర్,టీచర్,సిఏ ఇండియన్ ఫారెస్ట్ అధికారి,జూనియర్ లెక్చరర్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అవ్వాలని ఉందని కలెక్టర్ కు విద్యార్థినిలు తెలిపారు.కలెక్టర్ విద్యార్థినిలకు కెరియర్ పై దిశా నిర్దేశం చేస్తూ ఒకసారి జీవితంలో ఏమి అవ్వాలో నిర్ణయించుకున్న తర్వాత మధ్యలో మార్చుకోకూడదని, అన్ని అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ గమ్యాన్ని చేరేంతవరకు కష్టపడి చదువుకోవాలని సూచించారు.ప్రస్తుతం సమాజంలో డిమాండ్ ఏ రంగంలో ఉందో తెలుసుకోని, అనుభవం ఉన్న వారి



సలహా తీసుకోని , నైపుణ్యాల ను అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు.ఐటీ, మెడికల్,సివిల్ సర్వీసెస్, గ్రూప్స్,టీచర్ బిజినెస్, సి ఏ,వంటి ఏ రంగాల్లో ఇష్టమో,ఏ రంగంలో ప్రతిభ ఉందో గుర్తించి ఆదిశగా అడుగులు వేయాలని అన్నారు. వాటిని చేరుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాల ని,జీవితంలో విజయం సాధించడానికి పట్టుదల,సహనం, ఆత్మవిశ్వాసం అవసరమని తెలిపారు.5వ తరగతి నుండి డిగ్రీ వరకు 852 మంది విద్యార్థినులు ఇక్కడ చదువుకుంటున్నారని,డిగ్రీ విద్యార్థినిలకు ప్రత్యేకంగా కళాశాల కొరకు సూర్యాపేట పట్టణం విద్యా నగర్ మెట్రో హాస్పిటల్ వెనుక భాగం లో భవనమును ఏర్పాటు చేశామని వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆ భవనం పరిశీలించి మంచిగా పెయింట్స్ వేయాలని,తరగతి గదులలో లైటింగ్స్, ఫ్యాన్స్ ఏర్పాటు చేయాలని, టాయిలెట్స్, బాత్ రూమ్ లు వేరు వేరుగా ఏర్పాటు చేయాలని, ప్రతి ఫ్లోర్ లో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బి సి వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్ నాయక్, ఆర్ సి ఒ స్వప్న, డి సి ఒ లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ వేడుకలు జరుపుకోవాలి

**ఒకరినొకరు గౌరవించుకుంటూ సాంప్రదాయరీతిలో ఉత్సవాలు జరుపుకోవాలి**

**పీస్ కమిటీ మీటింగ్ లో ఎమ్మెల్యే బిఎల్ఆర్, అధికారులు**

**మిర్యాలగూడ, ఆగస్టు 23,( ప్రజాజ్యోతి ):**

నియోజకవర్గంలో త్వరలో జరగనున్న గణేశ్?ఉత్సవాలు ,మిలాద్?ఉన్?నబీ వేడుకలను ప్రజలు శాంతియుత, స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సూచించారు. శనివారం మిర్యాలగూడపట్టణంలోని ఐఎంఐ భవనంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గణేశ్ ఉత్సవాలపై శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,డీఎస్పీ రాజశేఖర్ రాజ్ లతో కలసి ఎమ్మెల్యే పాల్గొన్నారు.గణేశ్ ఉత్సవాల నిర్వహణపై హిందూ, ముస్లిం, క్రిస్టియన్ ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గణేశ్ ఉత్సవాలు సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలవాలని, ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా జరుపుకోవాలని కోరారు.ప్రజల సంప్రదాయాలకు భంగం కలగకుండాజరుపుకోవాలన్నారు.ప్రతీ మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు.కేబుల్ వైర్లు,విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఇదే నెలలో ముస్లింల మిలాద్ ఉన్ నబి పర్వదినం ఉన్నందున అందరూ కులమతాలకతీతంగా శాంతి సామరస్యాలను పెంపొందించుకుంటూ సాంప్రదాయంగా పండుగలు జరుపుకోవాలని కోరారు. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు జరనున్నట్లు తెలిపారు.శాంతిభద్రతల విషయంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టనున్నట్లు డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, తహసిల్దార్ సురేష్ కుమార్, సీఐలు మోతిరామ్, జెట్టి సోమ నరసయ్య, పి నాగ దుర్గాప్రసాద్, పలు మతాల పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.



## పేదింటి కుటుంబ పెద్ద మరణిస్తే ప్రభుత్వం నుంచి 20 వేల ఆర్థిక సహాయం

**జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులు దరఖాస్తు చేసుకోవాలి**

**జనవరి1,2024 తరువాత మరణించిన వారి కుటుంబం దరఖాస్తుకు అర్హులు**

**వారం రోజుల్లో దరఖాస్తులు సమర్పించాలని అధికారులకు ఆదేశాలు**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

నిరుపేదలైన కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి అండగా ప్రభుత్వం 20 వేల రూపాయలను అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న దరఖాస్తులను గుర్తించి వారం రోజుల్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై శనివారం ఆమె టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ పథకం కింద దారిద్ర్య రేఖ కు దిగువనున్న ప్రాథమిక ఆదాయం కలిగిన 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసున్న కుటుంబ పెద్ద పురుషుడు లేదా మహిళ సహజమైన లేదా ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో ఒకేసారి 20వేల రూపాయల నగదు సహాయాన్ని కుటుంబానికి అందించడం జరుగుతుందని తెలిపారు. కుటుంబంలో ప్రాథమిక సంపాదన దారుడు మరణించిన రెండు సంవత్సరాలు లోపు ఈ సహాయానికి వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అంత్యోదయ అన్నా భీమా యోజన, జన శ్రీ బీమా యోజన కింద లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అర్హులు కాదని స్పష్టం చేశారు. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తులను సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలని, దరఖాస్తు తో పాటు, మరణించిన వ్యక్తికి సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రం, వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు, దారిద్ర్య రేఖకు దిగువనున్నట్లు తెలిపే రేషన్ కార్డు లేదా ధ్రువ పత్రం జత చేయాలని, అదేవిధంగా సహాయం పొందేందుకు దరఖాస్తు చేసిన కుటుంబ సభ్యునికి సంబంధించిన వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు, వయస్సు, కుటుంబ సభ్యుని ధ్రువపత్రం, ఆధార్ లింక్ చేసిన బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ఖాతా వివరాలతో పాటు, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను జత చేసి సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. నల్గొండ జిల్లాకు జాతీయ కుటుంబ ప్రాయోజన పథకం కింద 3500 మందికి లబ్ధి చేకూర్చేం దుకు ప్రభుత్వం కేటాయిం చడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అందువల్ల జిల్లాలోని అందరూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు జనవరి,01, 2024 నుండి మరణించిన వారి వివరాలను మరణ రిజిస్టర్ ఆధారంగా తక్షణమే ఎంపీడీవోలకు పంపించాలని ఆదేశించారు. ఎంపీడీవోలు పరిశీలనానంతరం జాబితాలను తహసిల్దార్లకు సమర్పించాలని ఆదేశించారు. మున్సిపల్ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లు జాబితాను పంపించాలన్నారు. ఈ పథకం కింద జిల్లాలో అర్హత ఉన్న వారందరూ లబ్ధి పొందే విధంగా ఆర్డీవోలు, తాసిల్దారులు,ఎంపీడీవోలు, ఏపీఎంలు కృషి చేయాలని ,ప్రత్యేకించి మండల ప్రత్యేక అధికారులు సైతం ఈ విషయంపై సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని పర్యవేక్షించాలన్నారు. ఆర్ డి ఓ సబ్ కలెక్టర్ లు వెంటనే వారి పరిధిలోని ఏపీఎంలు, తహసిల్దారులు, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించాలని చెప్పారు. వచ్చే శనివారం లోపు దరఖాస్తులన్నింటిని తహసిల్దారులు పూర్తి విచారణ నిర్వహించి ఆర్డీవోకుసమర్పించాలని, ఆర్డీవోలు ఆన్లైన్ ద్వారా జిల్లా రెవిన్యూ అధికారికి పంపించాలని, జిల్లా కలెక్టర్ ద్వారాప్రభుత్వానికి అర్హత ఉన్న దరఖాస్తులను పంపించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## వెంకటేశ్వర్లు మృతి బాధాకరం



మునగాల ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):-

మునగాల మండలం పరిధిలోని తాడువాయి గ్రామం చెందిన జిల్లేపల్లి వెంకటేశ్వర్లు అనారోగ్యం తో మరణించటం బాధాకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం ఆయన పార్థివ దేహా న్ని థర్డ్ వారికి గ్రామంలో సందర్శించి మృత దేహానికి పూల వేసి నివాళు లర్పించారు, అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు, ఈ కార్యక్రమంలో మునగాల మాజీ జడ్పీటీసీ సభ్యులు కోలా ఉపేందర్, చిమిర్యాల మాజీ సింగల్ విండో చైర్మన్ ముత్తవరపు రమేష్, బీసీ సంఘ నాయకులు కోల ఆంజనేయులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## పి హెచ్ డీ పట్టా ను అందుకున్న ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



ఆత్మకూర్ ఎం ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు మజ్జిగ లక్ష్మణ్ జట్ట రవీందర్ ను శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో శనివారం రోజున ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా యువజన మండలి అధ్యక్షులు మాట్లాడుతూ యువత వీరిని ఆదర్శంగా తీసుకోవాలి అని కోరారు...ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్ ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ యువజన మండలి సభ్యులు దిగోజు శ్రీను,సాధు కార్తీక్,కోరే మహేష్,పంజాల వివేకానంద ,పంజాల రాజు లోడి మహేష్, ఎండీ యూనుస్, లోడి ప్రదీప్ కోరే ప్రశాంత్ ప్రమోద్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుండాల మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్

**- పలు కుటుంబాలను పరామర్శించిన బిక్షమయ్య గౌడ్**

గుండాల ఆగస్టు 24 (ప్రజా జ్యోతి)

గుండాల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఖలీల్ అమ్మకి ఇటీవల కాలి సర్జరీ జరగడంతో వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అనంతరం వస్తా కొండూరు గ్రామంలోని మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి తాత పెద్ద నల్ల రాంరెడ్డి ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని మరియు అప్పా రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మందాడి రామకృష్ణారెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు గిరికత్తుల శ్రీనివాస్ ,మాదబోయిన శ్రీనివాస్, మాదరబోయిన రామల్లు, మద్దుల బాల్రెడ్డి, అన్నెపర్తి బిక్షం, అన్నెపర్తి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# సురవరం సుధాకర్ రెడ్డి మృతి బాధాకరం

**-సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్**

మునగాల ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):-

సురవరం సుధాకర్ రెడ్డి మృతి భారతదేశానికి తీరనిలోటు అని సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ అన్నారు. శనివారం చిల్లంచర్ల రఘునాథం స్మారక భవనంలో, సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలో ఉద్యమం బాట పట్టి విద్యార్థి నాయకుడిగా,



యువజన సంఘం నాయకుడిగా, భారత కమ్యూనిస్టు పార్టీకి జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యుడిగా సురవరం సుధాకర్ రెడ్డి పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడంతో పాటు చట్ట సభలలో పేదల కోసం కోసం పోరాడారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిన్న రామయ్య, రాఘవరెడ్డి, శ్రీను, తండు శ్రీను, సిపిఎం నాయకులు బుర్రి శ్రీరాములు, చందా చంద్రయ్య, బచ్చలకూరి స్వరాజ్యం, బిఆర్ఎస్ నాయకులు కందిబండ సత్యనారాయణ, ఉడుం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల యుగంధర్ రెడ్డి,కాసర్ల వెంకట్, కె ఆర్ ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్ , ఎర్రబెల్లి, సామ్రాజ్యం, నారా గాని శివ ,తదితరులుపాల్గొన్నారు.

# ఇంకెన్నాళ్లు... ఎదురుచూపు?

**నేతల్లో పెరుగుతున్న అసహనం**

**దూరంగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు**

**గ్రామాల్లో కుంటుపడుతున్న అభివృద్ధి**

మునగాల ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) :

బీసీ రిజర్వేషన్ల అంశం ఇప్పట్లో తేలేలా కనిపించకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. దీంతో స్థానిక



సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలనుకున్న నాయకులు ఆశలు అడియాశలయ్యాయి. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడుతూ రావడంతో స్థానిక నేతలు నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయారు. ముఖ్యంగా అధికార పార్టీ నాయకులకు కక్కలేక మింగలేక అనే పరిస్థితి ఏర్పడింది. తమ పార్టీ అధికారంలో ఉండగానే స్థానికంగా గెలిచి రాజకీయంగా నిలదొక్కుకోని సత్తా చాటుదామనుకున్న నాయకులు కూడా ప్రభుత్వంపై తీవ్ర అసహనంతో ఉన్నారు. స్థానిక ప్రజా ప్రాతినిధ్యం లేకుండా



ప్రభుత్వాధికారులే పాలన నడపడంతో గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. ప్రజల సమస్యలను విని పరిష్కరించాల్సిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు లేకుండా పోవడంతో పాలన కేవలం అధికారుల చేతుల్లోనే పరిమితమైపోయింది. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు ప్రజలతో నేరుగా మమేకమయ్యే స్థాయిలో పనిచేస్తాయి. అభివృద్ధి పథకాలు, మౌలిక వసతులు, శుభ్రత, తాగునీరు ఇవన్నీ స్థానిక సంస్థల ద్వారానే క్రమబద్ధంగా అమలవుతాయి. పాలక వర్గాలు లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయి. సర్పంచుల పదవి కాలం ముగిసి నేటికి 22 నెలలు పూర్తి కావొస్తున్నా స్థానిక సమరం ఎప్పుడో తేలడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్ల బిల్లును తీసుకువచ్చింది. బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ పై గవర్నర్ నిర్ణయం తీసుకోకపోవడం తో పాటు బీసీ రిజర్వేషన్ల అమలు కేంద్ర పరిధిలో ఉండడంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం సందిగ్ధంలో ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం భయపడుతుందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ఇప్పటికైనా ఎన్నికలు త్వరగా నిర్వహించి స్థానిక ప్రజా ప్రాతినిధ్యం ఉంటే బాగుంటుందని ప్రజలు భావిస్తున్నారు.

## మాజీ పార్లమెంట్ సభ్యులకు సురవరం సుధాకర్ రెడ్డి ఘన నివాళులర్పించిన-సిపిఐ

వలిగొండ ఆగస్టు 23 ప్రజా జ్యోతి

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి శుక్రవారం రాత్రి 10 గంటలకు మరణించగా వలిగొండ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సంతాప సభకు మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి అధ్యక్షత ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి చిన్ననాటి నుండి విద్యార్థి, యువజన ఉద్యమాలలో తనదైన శైలి వేశారు, కమ్యూనిస్టు రాజకీయాల్లో అలవర్చుకొని జాతీయ స్థాయి వరకు ఎదిగారని వారు అన్నారు. 1998, 2004 వరకు రెండు పర్యాయాలు నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా కొనసాగారు. ఎంపీగా ఉన్నప్పుడు అనేక చట్టాలు అమలు జరిగాయని , ప్రధానంగా మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం అమలు చేశారని అన్నారు ఈ చట్టాల ద్వారా అట్టడుగు ప్రజలకు ఎంతో ఉపాధి చూపిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిర్పాంగి స్వామి, బీసీ సంఘం నాయకులు సాయిని యాదగిరి ,తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు శీలం స్వామి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్,సిపిఐ పట్టణ కార్యదర్శి సలిబద్రి రవీందర్, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్, సిపిఐ మండల సమితి నాయకులు బాలగోని సత్యనారాయణ, బొడిగ సుదర్శన్, పులిపలుపుల మల్లేశం, సుద్దాల సాయికుమార్, కట్ల యాదగిరి,అంబటి అంజయ్య, పారుపల్లి నరసింహ, ఎడవెల్లి వేమన్న, సిపిఎం నాయకులు గర్దాస్,నరసింహ వేముల సురేందర్,శీలం ఇంద్ర, బత్తిని రవీందర్ ,తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల హామీల అమలు చేయాలి: బిజెపి నేత దాసరి మల్లేశం

**ఆలేరు, ఆగష్టు 23(ప్రజా జ్యోతి):**



అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఆలేరు మండల తహసిల్దార్ ఆంజనేయులు కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆలేరు మండలంలో పలు గ్రామాలలో సమస్యలు పేరుకపోయాయని, సంవత్సర కాలంలో వాటి పరిష్కారాన్ని స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు.కొలనుపాక గ్రామంలో వాగుపై బ్రిడ్జి నిర్మించాలని, గుండ్లగూడెం రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం యూరియా ఇచ్చినప్పటికీ, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోవడంతో రైతులు ఎరువుల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రైతులకు పంట రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలని, కెనాల్ కాలువలను పూర్తి చేసి సాగునీరు అందించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి ఆగిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు మండలంలోని కొలనుపాక గ్రామంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు భోగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు అంకిరెడ్డి శ్రీనివాస్, శేషత్వం అమరేందర్, వెంకటేష్, జిల్లా బీజేవైఎం ప్రతినిధి తీరాల శంకర్, నాయకులు రాజు బైరి, మహేందర్ కట్ట, అమరేందర్ రెడ్డి, గడ్డం సందీప్, గిరిబోయిన పరుశరాములు, శివ, పృధ్వి, సంతోష్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా: బిజెపి నేత నీరటి చంద్రమోహన్

**ఆలేరు, ఆగష్టు 23(ప్రజా జ్యోతి):**



అన్ని రంగాలలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి పాలవుతామని భయంతోనే ఎన్నికలను వాయిదా వేస్తున్నదని బిజెపి రాష్ట్ర నాయకుడు నీరటి చంద్రమోహన్ అన్నారు. శనివారం ఆలేరు మండలం శారాజ్ పేట గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా ప్రజాస్వామ్యాన్ని అవమానపరుస్తోందని ఆరోపించారు. సర్పంచ్ పదవీకాలం ఫిబ్రవరి 2024కే ముగిసింది. ఎంపీటీసీ, జెడ్పిటిసి పదవీకాలం జూన్ 2024కే ముగిసింది. మున్సిపల్ సంస్థల పదవీకాలం సెప్టెంబర్ 2024కే ముగిసింది. అయినప్పటికీ ప్రభుత్వం ఎన్నికలు జరపకపోవడం ఓటమి భయమే కారణం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలు, 420 పథకాల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆయన విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీల్లో అమలు జరగలేదని, గతంలో టిఆర్ఎస్ పాలన ఏ విధంగా ఉన్నదో ఇప్పుడు కాంగ్రెస్ పాలన కూడా అదే తరహాలో ఉందని వ్యాఖ్యానించారు. ఇప్పుడు షారాజుపేటలో ఎన్నికలు వచ్చినా బిజెపి సర్పంచిని గెలిపించడం ఖాయం. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగరడం తప్పదు అని నీరటి చంద్రమోహన్ ధీమా వ్యక్తం చేశారు.

# సజావుగా గణేశ్ ఉత్సవాలు

### నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

### గణేష్ ఉత్సవాల బందోబస్తుపై అధికారులతో ఈరోజు రాచకొండ సిపి వీడియో కాన్ఫరెన్స్



**భువనగిరి,ఆగస్ట్ 23(ప్రజాజ్యోతి)**

త్వరలో ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన, భద్రతా ఏర్పాట్లపై రాచకొండ పోలీస్ కమీషనర్ శ్రీ సుధీర్ బాబు,ఐపీఎస్.శనివారం అధికారులతో సిపి ఆఫీసు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారికి సూచనలు, దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,రాష్ట్రంలో జరుపుకొనే అతిపెద్ద ఉత్సవాల్లో ఒకటైన వినాయక చవితి వేడుకలు ప్రణాళిక ప్రకారం జరగాలని,ఎక్కడా అవాంఛిత సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన వాతవరణంలో నిమజ్జనం జరిగేలా చూడాలని అధికారు లకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విష యంలో నిర్వాహకులతో, అధికారులు,ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలని, ఆయా ప్రాంతాల్లోని పౌరవిభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రానున్న గణేష్ నవరాత్రోత్సవాల ఏర్పాట్ల నిర్వహణ, భద్రతకు సంబంధించిన రాచకొండ పోలీస్ అధికారులు, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్యశాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా సజావుగా జరుపుకునేలా చూడాలన్నారు. సీపీ గారు సూచించారు. ఇన్ స్పెక్టర్లు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలన్నారు

# రాజీ మార్గమే రాజ మార్గం

### జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

### ప్రధాన న్యాయ మూర్తి జయరాజు

**భువనగిరి,ఆగస్ట్ 23**

(ప్రజాజ్యోతి)జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,యాదాద్రి భువనగిరి అధ్యక్షులు,మరియు జిల్లా ప్రధాన, న్యాయమూర్తి ఎ.జయరాజు ఆధ్వర్యంలో జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం కోర్టు ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పెండింగ్ లో ఉన్న అన్ని క్రిమినల్ కేసుల పరిష్కారానికి మరియు కేసులలో ముద్దాయిలపై జారీ చేయబడిన,నాన్ బెయిలబుల్ వారంట్లలో తక్షణ తామీలు, ముద్దాయిల అరెస్ట్ వంటి అంశాలపై సమావేశంలో పాల్గొన్న మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ముక్తిదా, కార్యదర్శి,జిల్లా న్యాయ సేవ అధికార సేవా సంస్థ వి మాధవి లత అదనపు సీనియర్ సివిల్ జడ్జి,ఎన్,శ్యాంసుందర్ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి, యాదాద్రి,భువనగిరి జిల్లా అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీ నారాయణ, ఏసీపీ యాదగిరిగుట్ట శ్రీనివాస్ నాయుడు,ఏసిపి ట్రాఫిక్ ప్రభాకర్ రెడ్డి,ఎక్సైజ్ సీఐ లతో చర్చించి కేసుల పరిష్కారానికై తగు సూచనలు చేశారు. సెప్టెంబర్ 13వ తేదీన నిర్వహించే,జాతీయ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికై తీసుకో వలసిన ప్రత్యేకమైన టువంటి చర్యలు,సంబంధిత కేసులలో పార్టీలకు జారీ చేయవలసిన నోటీసులు,కౌన్సిలింగ్ అంశాలపై తగు సూచనలు చేసి,పోలీసు వారు,న్యాయ వాదులు తగిన విధంగా సహకరించి జాతీయ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులను పరిష్క రించాలని ముఖ్యంగా చిన్న చిన్న తగాదాలను పరిష్కరించి నట్లయితే కేసుల భారం తగ్గి తీక్షణమైన నేరాలకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టటానికి వీలు అవుతుందని తెలిపారు మరియు మారుమూల,ప్రాంతాల్లో కూడా ఈ లోక్ అదాలత్ పై ప్రత్యేకమైన అవగాహన ఏర్పరచాలని,ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ బెంచీలు ఏర్పాటు చేయడమైనది తెలియచేసి, న్యాయ మూర్తులు , పోలీసు అధికారులు జాతీయ లోక్ అదాలత్ ప్రచార నిమిత్తమై తయారుచేసిన గోడ పత్రికను ఆవిష్క రించారు.90 రోజుల మధ్యవర్తిత్వ అవగాహన కార్యక్రమములో బాగంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో మధ్యవర్తిత్వ న్యాయవాదుల ద్వారా కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగిస్తున్నట్లు , ఈ మధ్యవర్తిత్వ పరిష్కారంలో బాగంగా వైవాహిక జీవన సంబంధిత రెండు వివాద కేసులు పరిష్కరించినట్లు తెలిపి ప్రజలు,కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి కేసులు పరిష్కరించుకునేలా కూడా చర్యలు తీసుకోవాలని సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయ రాజ్ కోరారు.

### పోక్సో కేసుల పరిష్కారం తీసుకోవాల్సిన తగు చర్యలపై సమావేశం

పోక్సో కేసుల పరిష్కారం , త్వరితగతిన పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలు బాధ్యతలు,బాధితుల పునరావాసం,అందచేస్తున్న నష్ట ప్రరిహారం సంబంధిత అంశాలపై సమావేశంలో పాల్గొన్న ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి, బాలల సంరక్షణ సమితి అధ్యక్షులు బండారు జయశ్రీ, జిల్లా పరిరక్షణ అధికారి నరసింహా రావు, బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ అనంతలక్ష్మి, కౌన్సిలర్ అలివేలు, సఖి సెంట్రల్ అడ్మిన్ వినీల లతో చర్చించి పోక్సో కేసుల త్వరితగతిన పరిష్కారం, బాలల పునరావాసం, బాధితులకు అందచేస్తున్న నష్టపరిహారం అంశాలపై తగు సూచనలు చేసారు.



# అనురాగ్ ఇంజనీరింగ్ కాలేజీ లో గ్రాడ్యుయేషన్ డే

**అనంతగిరి, ఆగష్టు 23 ప్రజా జ్యోతి :**



అనంతగిరి మండల పరిధిలోని అనురాగ్ ఇంజనీరింగ్ కాలేజీ లో గ్రాడ్యుయేషన్ డే ను శనివారం అట్టహాసంగా నిర్వహించారు ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ హైదరాబాద్ రెక్టార్ డాక్టర్ కె విజయ్ కుమార్ రెడ్డి మరియు ప్రభాకర్ యాస, సీఈఓ సెనారా టెక్నాలజీస్ పాల్గొన్నారు ప్రథమ మరియు ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు పట్టాలను అందజేశారు. కాలేజీ టాపర్ గా రాణించిన విద్యార్థిని సమ్మడి మాధురిని ప్రత్యేకంగా అభినందించి కీర్తిశేషులు పల్లా రాఘవరెడ్డి మెమోరియల్ బంగారు పతకం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు కృత్రిమ మేధస్సు ఏఐ మీద పరిజ్ఞానం సాధించి ఉన్నత స్థానాలు అధిరోహించాలని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమమునకు కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ టి సురేష్ కుమార్ అధ్యక్షత వహించి వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు ఉత్తీర్ణత పత్రాలను అందజేసినారు. విద్యార్థులందరూ భవిష్యత్తులో మంచి పొజిషన్లో ఉండాలని తగిన సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ కే జైపాల్ రెడ్డి, పరిపాలన విభాగం అధికారి ఎం భూపతి రావు, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ వై హరికృష్ణ మరియు కాలేజీ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసినారు.



# సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి: తపస్ జిల్లా అధ్యక్షులు రేపాక ఉమా

**ఆలేరు, ఆగస్టు 23(ప్రజా జ్యోతి):**




సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను వెంటనే అమలు చేయాలని తాపసి జిల్లా అధ్యక్షురాలు రేపాక ఉమా డిమాండ్ చేశారు. శనివారం ఆలేరు మండలంలో మండలంలోని పలు పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున సభ్యత్వం తీసుకుని సంఘంలో చేరారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు సీపీఎస్ రద్దు చేసి, ఓపీఎస్ అమలు చేయాలి. లేకపోతే ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ చేపడతాం అని హెచ్చరించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్సీలను వెంటనే అమలు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్ధతి ద్వారా జీతాలు చెల్లించేలా ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలను తక్షణమే విడుదల చేయాలని, కేజీబీవీ మహిళా ఉపాధ్యాయినులకు ఎంటీఎస్ ఇవ్వాలని, పాఠశాలల్లో కేర్ టేకర్‌లను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పల్ల రామకృష్ణారెడ్డి, జిల్లా బాధ్యులు కే. సుభాషిణి, వెంకటేశ్వర్లు, దూడల వెంకటేశ్, జైని వెంకటేశ్వర్, సైదారావు, మండల బాధ్యులు రాఘవరెడ్డి, కల్పన, యెడ్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం కారణంగా గణేష్ ఉత్సవాలు తొమ్మిది రోజులే జరపాలి

**కోదాడ టౌన్, ఆగస్టు 23(ప్రజా జ్యోతి):**



ప్రతి సంవత్సరం చిన్న పెద్ద ఆడ మగ అనే తేడా లేకుండా ఎంతో ఉత్సవంగా జరుపుకునే వినాయక చవితి 27-08-2025 బుధవారం నాడు ప్రారంభం కానున్నదని దేవి ఉపాసకులు త్రిశక్తి శాంభవి పీఠాధిపతులు విష్ణు బోట్ల హరి ప్రసాద్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా విష్ణుబోట్ల మాట్లాడుతూ స్వస్తిశ్రీ చంద్రమాన శ్రీ విశ్వవసు నామ సంవత్సర భద్రపద శుద్ధ చవితి 27.08.2025న ఉదయం 4:30 నిమిషముల నుండి శ్రీ సిద్ధి వినాయక పూజ చేయుటకు శుభప్రదంగా ఉన్నది తొమ్మిది రోజులు 04-09-2025 గురువారం వరకు నవరాత్రుల పూజల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు ప్రజలు జరుపుకోవాలని అన్నారు. ఇందులో ఎలాంటి మార్పు ఉండదు ఆ తరువాత 07-09-2025 ఆదివారం నాడు రాత్రి 9:30 దగ్గర నుంచి చంద్రగ్రహణం ఉన్నది కావున ఈ సంవత్సరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు 11 రోజులు చేస్తాం 13 రోజులు చేస్తాం అంటే వీలు కాదు అని అన్నారు. ఎందువలన అంటే గ్రహణం ఉన్నప్పుడు మనం ఏర్పాట్లు చేసిన గణపతి పీఠాలు గ్రహణకు ముందే ఉద్వాసన నిమర్జనా కార్యక్రమాలు రావాలి ఇది గమనించి అందరూ కూడా మీరు చేస్తున్న గణపతి మండపాలు యొక్క కమిటీ వాళ్లకి భక్తులకి తెలియజేయడి.

## అయ్యప్ప కోవెలలో వైభవంగా మహా మృత్యుంజయ హెూమం



**అనంతగిరి ఆగస్టు 23 ప్రజా జ్యోతి :**

తెలంగాణ శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్పస్వామి సన్నిదిన అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో శనివారం అమావాస్య సందర్బంగా మహా మృత్యుంజయ హెూమం వైభవంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో సమస్త ప్రజల అప మృత్యు, భయ, దోశాలు తొలగి ఆరోగ్యముగా జీవించాలని హెూమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు,కొండపల్లి కిషన్ రావు, చండి రాణి దంపతులు,గాదం శ్రీను, గరిడేపల్లి ఉపేందర్, యాగ్నిక స్వామి తీర్థం వేంకటేష్ శర్మ పాల్గొన్నారు.

## ఎంపీ,ఎమ్మెల్యే కు వినతి పత్రం



**రామన్నపేట ఆగస్టు 23 ప్రజా జ్యోతి**

రామన్నపేట కొమ్మాయిగూడెం రహదారిలో ఇటీవల 35 కోట్లతో మంజూరైన నూతన సబ్ కోర్టు భవనానికి రోడ్డు,నూతన కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని శనివారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో రామన్నపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎంఏ మజీద్, సీనియర్ న్యాయవాదులు యాపాల కృష్ణారెడ్డి, అశోక్ కుమార్, శ్రావణ్, బాలరాజు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి లో ఘనంగా టీఎల్ఎం మేళ

**తుర్కపల్లి మండలం, ఆగస్టు 23(ప్రజా జ్యోతి)**



తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండలంలోని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలల టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ ప్రదర్శించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాలతి ఆధ్వర్యంలో తహసిల్దార్ దేశనాయక్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి లు రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు అందరూ లో కాస్ట్, నో కాస్ట్ మెటీరియల్ను అనగా ఖర్చు లేని అతి తక్కువ ఖర్చుతో కూడినటువంటి మెటీరియల్ను తయారు చేయడం జరిగిందన్నారు. వారు నిత్యం పాఠశాలల్లో ఈ మెటీరియల్ ఉపయోగిస్తూ విద్యార్థుల్లో నైపుణ్యాలు వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నారని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాంపల్లి శ్రీనివాస్, మంజూష రాణి, స్వరూపారాణి, బాలమణి ఆధ్వర్యంలో బెస్ట్ టి ఎల్ ఎం ను సెలెక్ట్ చేశారు. తెలుగు సబ్జెక్టులో ప్రథమ స్థానం ప్రాథమిక పాఠశాల ఎంజి బండల్, ద్వితీయ స్థానం ప్రాథమిక పాఠశాల కోనాపురం, ఇంగ్లీషులో మొదటి స్థానం ప్రాథమిక పాఠశాల ములకలపల్లి, ద్వితీయ స్థానం ప్రాథమిక పాఠశాల మాదాపురం, గణిత విభాగంలో మొదటి స్థానం ప్రాథమికోన్నత పాఠశాల తిరుమలపురం ,ద్వితీయ స్థానం ప్రాథమిక పాఠశాల రాంపూర్ తండా, పరిసరాల విజ్ఞానంలో మొదటి స్థానం ప్రాథమిక పాఠశాల నాగాయపల్లి, ద్వితీయ స్థానం ప్రాథమిక పాఠశాల తుర్కపల్లిలు నిలిచాయి. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన పాఠశాలలు జిల్లా స్థాయిలో జరిగే టీఎల్ఎం మేలుకు ఎంపిక కాబడతాయని ఎంఈఓ మాలతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన పాఠశాలలకు బహుమతులు అందజేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులకు గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చిన్న కిష్టయ్య భోజన సదుపాయం కల్పించారు. మెమొంటోలను ఇటికాల మల్లేశం, శాలువలు జక్కుల సుభాషిని సౌజన్యంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల మండల బాధ్యులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తన తల్లి నేత్రాలను దానం చేసిన గాదం శెట్టి శ్రీనివాసరావు

**కోదాడ టౌన్, ఆగస్టు 23( ప్రజా జ్యోతి):**



తల్లి చనిపోయిన పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా పదిమందికి మంచి చేయాలన్న సంకల్పంతో తన తల్లి నేతలను దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు కోదాడ స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు శనివారం తన తల్లి సీతారావమ్మ అనారోగ్యంతో బాధపడుతూ వారి నివాసంలో మృతి చెందారు. తల్లి చనిపోయిన బాధలో ఉండి కూడా తన తల్లి నేత్రాలు మరి కొందరికి ఉపయోగపడాలన్న సంకల్పంతో ఖమ్మం నేత్ర నిధి వారికి సమాచారం అందించడంతో వారు నేత్రాలను సేకరించారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ ఉపాధ్యక్షులు ఓరుగంటి కిట్టు, నాగు బండి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చారుగండ్ల ప్రవీణ రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి యాద సుధాకర్, గుడుగుంట్ల సాయి, వెంపటి ప్రసాద్, పందిరి సత్యనారాయణ, ప్రభాకర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలు దరఖాస్తు చేసుకోవాలి

**నాంపల్లి,ఆగస్టు,23(ప్రజా జ్యోతి):**



జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద ఎవరైన ఇంటి యజమానిగా ఉండి 18 నుండి 60 ఏళ్ల లోపు వయస్సు కలిగి మరణించిన వారీ కుటుంబ సభ్యులు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నాంపల్లి తహసీల్దార్ గూగులోత్ దేవ సింగ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబం బిపీఎల్ క్రింద ఉండి తెలుపు రేషన్ కార్డు కలిగి సంవత్సరానికి రూ.60వేలు వరకు ఆదాయం కలిగినటువంటి వారు పథకానికి అర్హులు, కావున కుటుంబ యజమాని ఎవరైనా మరణించినట్లయితే అట్టి యజమాని కుటుంబ సభ్యులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చును. ఈ పథకం కింద అర్హులైనటువంటి వ్యక్తులకు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద అర్జీదారులకు రూ. 20 వేలు ఆర్థిక సహాయం చేయబడుతుంది. కావున ఇట్టి అవకాశాన్ని మండలం పరిధిలోని బాధిత కుటుంబానికి చెందిన వ్యక్తులు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందగలరని కోరనైనది.

## ఉపాధి హామీ పథకంలో అధిక దినాలు పనిచేసిన కూలీకి సన్మానం

**అనంతగిరి ఆగస్టు 23 ప్రజా జ్యోతి:**

అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో శనివారం రోజున పనుల జాతర - 2025 కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా 743 మంది కూలీలు పనిచేయగా వారిలో అత్యధిక పనిదినాలు చేసిన ఉపాధి హామీ కూలీ వికలాంగురాలు అయిన తొడేటి రాజ్యం ని పనుల జాతర కార్యక్రమం సందర్భంగా వారిని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు అధికారికంగా సన్మానిం చడమైనదిఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్య దర్శి సౌమ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నందిగామ శ్రీనివాస్, సీనియర్ మేట్లు కొల్లు సుబ్బారావు, చింతా సునిత,మేళ్ళచెర్వు గురవయ్య, కంటు శ్రీకాంత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు



# డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి కల్పన పై దివ్యాంగులకు ఒకరోజు శిక్షణ





## స్వయం ఉపాధి కల్పన కొరకు మంజూరైన యూనిట్ గ్రాంట్ పత్రాలను అందజేసిన ఎంపీడీవో

**మిర్యాలగూడ, ఆగస్టు 23, ( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని మండల సమైక్య కార్యాలయంలో శనివారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పన పై డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శేషగిరి శర్మ హాజరై దివ్యాంగులకు అభ్యర్థులకు బెన్ఫిషరీ గ్రాంట్ పత్రాలను అందించారు. అనంతరం శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పన కోసం నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమం దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. అదేవిధంగా దివ్యాంగులు ఎవరిపై ఆధారపడకుండా స్వయంగా తమ వ్యాపారాన్ని తామే చేసుకునే విధంగా దోహదపడుతుందన్నారు. రెడ్డిస్ ల్యాబ్ ఫౌండేషన్ వారు దివ్యాంగుల స్వయం ఉపాధి కల్పన కొరకు మండలాన్ని యూనిట్ గా తీసుకొని వివిధ గ్రామాల నుండి అర్హులైన 16 మంది దివ్యాంగ అభ్యర్థులను ఎంపిక చేసి వారు వ్యాపారాలు చేసుకుంటూ అభివృద్ధి చెందడానికి ఒక్కొక్క అభ్యర్థికి 25వేల రూపాయల విలువచేసే కుట్టు మిషన్లు,పిండి మిల్లులు,మరికొన్ని యూనిట్లను అందించడం చాలా అభినందించదగ్గ విషయం అన్నారు. సమాజంలో అన్ని బాగుండి కూడా ఏమీ చేయకుండా ఇతరులపై ఆధారపడి బ్రతికేవారు ఉన్న ఈ రోజుల్లో దివ్యాంగులు తమ సొంత వ్యాపారంపై అభివృద్ధి చెందాలనే ఆలోచనతో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమానికి వచ్చిన దివ్యాంగ మిత్రులనుఅభినందిస్తున్నామన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న దివ్యాంగ అభ్యర్థులకు బెనిఫిషరీ యూనిట్ గ్రాండ్ పత్రాలను అందజేశారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డైరెక్టర్ పిఎన్ శ్రీనివాస్ దివ్యాంగులకు శిక్షణ తరగతులు నిర్వహించిన అనంతరం వ్యాపార అభివృద్ధికి కావలసిన మెలుకువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రామలింగయ్య, సిడిపిఓ మామత, ఏపిఎం దిలీప్ కుమార్,డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ టెరిటరీ హెడ్ సాయితేజ, క్లస్టర్ కోఆర్డినేటర్స్ ఓం ప్రకాష్, మహేష్,మణికంఠ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్ దారుల మహాగర్జన సన్నాహక సదస్సును విజయవంతం చేయాలి



**అనంతగిరి ఆగష్టు 23 ప్రజా జ్యోతి :**

ఆగష్టు 31న కోదాడలో నిర్వహించే వికలాంగులు,వితంతువులు,వృద్ధులు చేయూత పెన్షన్ దారులు మహా గర్జన సన్నాక సదస్సు పాల్గొని విజయవంతం చేయాలని విహెచ్పిఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు రావి స్నేహలత చౌదరి పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని రంగయ్య గూడెం గ్రామంలో పింఛన్దారులను కలిసి రాష్ట్ర ప్రభుత్వ నుండి జరుగుతున్న అన్యాయాన్ని వారికి వివరించి సన్నాహక సదస్సుకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా రావి స్నేహలత చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులకు 6000 వృద్ధులకు వితంతువులకు నేత గీత బీడీ కార్మికులకు 4000 చేయూత పెన్షన్లు అందిస్తానని ఇచ్చిన మాట తప్పిందన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు సెప్టెంబర్ 9న హైదరాబాద్ పరేట్ గ్రౌండ్లో జరిగే చేయూత పెన్షన్ దారుల మహా గర్జన విజయవంతం చేసేందుకుగాను కోదాడ లో నిర్వహిస్తున్న మహాగర్జన సన్నాహక సదస్సు లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంజీ చాంద్, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## నేల రాలిన ఎర్రమందారం

**కన్నీటితో కామ్రేడ్ల ఘన నివాళి**

**సూరవరం సుధాకర్ రెడ్డి మృతికి సంతాపం**

**రామన్నపేట ఆగష్టు 23 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో స్థానిక సుభాష్ సెంటర్లో సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మరణానికి చింతిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించిన కామ్రేడ్లు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ మాట్లాడుతూ, సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు అని. 1970లో ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శిగాను ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శిగా పనిచేస్తూ ఢిల్లీలో నివాసం ఉంటూ విద్యార్థి యువజన సమస్యలపై ఎనలేని పోరాటం చేసిన ఘన చరిత్ర సురవరం సుధాకర్ రెడ్డి అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర కార్యదర్శిగా జాతీయస్థాయిలో పనిచేసిన తెలుగువాడని అలాంటి నాయకుడు దూరం కావడం ఎంతో బాధాకరమైన కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ 83 సంవత్సరాల వయసులో గచ్చిబౌలిలోని కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారుజామున మరణించడం జరిగిందని. నల్లగొండలో జరిగిన సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాల్లో పాల్గొని ఇదే నా చివరి మీటింగ్ అవుతుందేమోనని బాధపడ్డారని రాబోయే బావి తరాలకు సూరవరం ఆదర్శప్రాయమని విషయ పరిజ్ఞానం గల టువంటి నాయకుడని. గొప్ప కమ్యూనిస్టు యూదులని. అలాంటి నాయకుని ఆశయాలు నెరవేర్చడానికి సిపిఐ పార్టీ అభివృద్ధికి కంకణబద్ధులై కార్యకర్తలు పని చేయాలని సందర్భంగా అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎర్ర రమేష్, సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య ,సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, వీరమల్ల ముత్తయ్య ,బగవంత గంగాపురం వెంకటయ్య, ఉట్కూరు కృష్ణ ,రామచంద్రం, శివరాత్రి సమ్మయ్య ,పెండెం రవీందర్ ,జగన్నాథం ,మల్లేష్, పల్లె మల్లె రమేష్, కళ్లెం యాదగిరి, శివరాజ నరసింహ, వివిధ పార్టీల నాయకులు జిల్లా వెంకటేష్, భావనపెల్లి బాలరాజు, అందులో అనుమంతు, కేశవదాస్ వెంకటేశం, లక్ష్మీపతి పాల్గొన్నారు.



## విద్యుత్ అంతరాయం

**అనంతగిరి ఆగష్టు 23 ప్రజా జ్యోతి:**

అనంతగిరి మండలంలోని శాంతినగర్ సబ్ స్టేషన్ లో అత్యవసర మరమ్మత్తుల కారణంగా ఆదివారం రోజున ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు శాంతినగర్ సబ్ స్టేషన్ పరిధిలోగల శాంతినగర్, లకారం, బొజ్జగూడెం తండ గ్రామాలలో మరియు శాంతినగర్, బొజ్జగూడెం ఇండస్ట్రీస్ కు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కావున ప్రజలందరూ సహకరించగలరని అనంతగిరి ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.

## సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేయాలి



మల్లేపల్లి,ఆగస్టు 23, ( ప్రజా జ్యోతి)బీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓపిఎస్ విధానాన్ని అమలు పరచాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టి పి యు ఎస్ )జిల్లా ఉపాధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తపస్ నిరసన కార్యక్రమంలో భాగంగా భోజన విరామ సమయంలో కొండమల్లేపల్లి తహసిల్దార్ శ్రీ నరేందర్ కుమార్ గారికి వినతి పత్రం తదితరులు పాల్గొన్నారు.

## శశికాంత్ కుటుంబానికి అండగా ఉంటా: చెవిటి వెంకన్న యాదవ్

**తుంగతుర్తి (మద్దిరాల), ఆగస్టు 23,(ప్రజా జ్యోతి):**



మండల పరిధిలోనీ గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తడకమళ్ళ శశికాంత్ (36) శనివారం గుండె పోటు తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ శశికాంత్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన, పార్థివ దేహానికి రేతినేని శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి మాన్సింగ్ నాయక్ తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీతో ముఖ్యంగా నాతో ఉన్న అనుబంధాన్ని గురించి ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. డప్పు కళాకారుల ఆటపాటలు, బంధుమిత్రుల అశ్రునయాల మధ్య శశికాంత్ అంతిమయాత్ర కొనసాగింది. వెంకన్న యాదవ్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలేపాక రామచంద్రు, కొండగడుపుల శ్రీకాంత్, నాగయ్య, వల్లపు మహేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవా కమిటీకి పోలీస్ అవగాహన సదస్సు

**రామన్నపేట ఆగష్టు 23 (ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పోలీస్ స్టేషన్లో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు ఎస్సై డి నాగరాజు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా రోడ్లకు అడ్డుగా షెడ్డు నిర్మాణం చేయరాదు, ఎలాంటి విద్యుత్ లేదా అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఇసుక .నీరు. ఫైర్ సిలిండర్లు ఏర్పాటు చేసుకోవాలి. డీజే లకు ఎలాంటి పర్మిషన్ లేదు ప్రజలకు ఇబ్బంది కలగకుండా రాత్రి 10 గంటల లోపు మైకులు బంద్ చేయాలి. గణేష్ దగ్గర రాత్రి వేళలో నిర్వాహకులు కాపలాగా ఉండాలి ఎలాంటి మతవిద్వేషాలు జరగకుండా చూసుకోవాలి. గణేష్ చేతిలో లడ్డు విషయంలో ఎలాంటి సంబంధిత పాటలు మాత్రమే పెట్టాలి ఏలాంటి జానపద గేయాలు పెట్టరాదు.

# అయ్యా ఎమ్మెల్యే గారూ..... మీరైనా మా రోడ్డు బాగు చేయండి సారూ....!

## కంపచెట్ల తో మూసుకుపోయిన పాముల పహాడ్ - కొప్పోలు రోడ్డు శిధిలావస్థలో బ్రిడ్జి సొంత ఖర్చులతో రోడ్డు కు ఇరువైపులా కంపచెట్లు తొలగించుకుంటున్న రైతులు





**మిర్యాలగూడ,ఆగస్టు 23, ( ప్రజాజ్యోతి ):**

మూడు నియోజకవర్గాలు విస్తరించి ఉన్న మండలంలో ఉన్నారూ ఆ గ్రామస్తులు... ఓ మంత్రి కూడా ఈ నియోజకవర్గంలో భాగస్వామి అయి ఉన్నాడు.. పైగా రోడ్డు భవనాల శాఖ మంత్రి కావడం విశేషం కాగా... ఆ ఊరికి పోయేందుకు రోడ్డు సక్రమంగా లేకపోవడం గమనార్హం... గతంలో అనేక పర్యాయాలు నిధులు మంజూరై రోడ్డు వేస్తామంటూ శంకుస్థాపనలు కూడా చేశారు... కానీ పనులు మొదలుపెట్టిన దాఖలాలు లేవంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే బిఎల్ఆర్ తమ గోడు ఆలకించి రోడ్డు నిర్మించాలంటూ చేతులెత్తి వేడుకుంటున్నారు మాడుగులపల్లి మండలం కొప్పోలు గ్రామ ప్రజలు. పాములపహాడ్ నుండి కొప్పోలు వరకు మట్టి రోడ్డు దిక్కుగా ఉంది. నిత్యం ప్రయాణికులు, బాటసారులు, రైతులు తిరిగే మార్గంలో ఎప్పుడు కంపచెట్లతోప్రమాదకరంగా మారిన రోడ్డు ను తెలంగాణ రాష్ట్రం రాకముందు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సహకారంతో మాలి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలోరోడ్డుకు,నల్లవాగు పైన బ్రిడ్జి సిసి రోడ్డు మరమ్మతులుచేయించారు.బారీ వరద ప్రవాహం పెరగడంతో ఆనాడు నిర్మించిన బ్రిడ్జి నేడు శిధిలావస్థకు చేరింది.నాటి నుండి నేటి వరకు పాములపాడు కొప్పల్ రోడ్డు గురించిఅధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ స్పందించి పట్టించుకున్న దాఖలు లేవు. కొన్ని సంవత్సరా లుగా రోడ్డు కుఇరువైపులా దట్టమైన కంపచెట్లు పెరిగి ప్రమాదకరంగామారడంతో అనేకసార్లు అధికారుల , ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం శూన్యంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా రైతులు తమ సొంత ఖర్చులతో కంప చెట్లు తొలగించు కోవాల్సిన దుస్థితి ఏర్పడింది.గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే రోడ్డు మంజూరు అయిందని, శంకుస్థాపన జరిపి కొబ్బరికాయ కొట్టడం, వెళ్లిపోవడమే తప్పా రోడ్డు పనులు ప్రారంభించిన దాఖలు లేవు,ప్రభుత్వాలు ఏర్పడినప్పుడల్లా రోడ్డు మంజూరు చేస్తున్నారు పనులు మాత్రం చేయడం లేదని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాములపహాడ్ నుండి కొప్పోలు వరకు సుమారు నాలుగున్నర కిలోమీటర్లకు గాను రెండున్నర కోట్లు మంజూరు అయిందని అనేక సార్లు పేపర్లలో వార్తలు ప్రచారించడం తప్పా రోడ్డుకు నేటి వరకు ఎలాంటి పనులు చేపట్టలేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తక్షణమే స్పందించి ప్రత్యేక చొరవ తీసుకొని శిధిలావస్థకు చేరిన బ్రిడ్జి, రోడ్డు పనులు ప్రారంభించాలని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు సబ్బుమహేందర్ రెడ్డి, సబ్బు శ్రీనివాసరెడ్డి దామెర్ల బిక్షం , అలుగునూరి ఈదయ్య, గూడెపూరి లక్ష్మీనర్సు, దొమ్మాటి సైదులు, బంటు సైదులు , దామెర్ల శ్రీను, దొమ్మాటి శ్రీరాములు, మల్లయ్య, జానకి రాములు, నాగేశ్వరరావు, బంటు సరోజ, బంటు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలను ఉపయోగించుకోవాలి.. సీనియర్ సివిల్ జడ్జి సురేష్



**కోదాడ టౌన్, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):**

వయోవృద్ధులు తమ హక్కుల రక్షణకు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. కోదాడ పెన్షనర్స్ భవన్లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. తమ సమస్యల పరిష్కారం కోసం వయోవృద్ధులు ట్రిబ్యునల్, కోర్టులను ఆశ్రయించి న్యాయం పొందాలని సూచించారు.ఆర్డిఓ ఆధ్వర్యంలో ట్రిబ్యునల్ ద్వారా వయోవృద్ధుల సంక్షేమం కోసం,హక్కుల కోసం పని చేస్తుందన్నారు. వయోవృద్ధుల కోసం ప్రభుత్వాలు అనేక రాయితీలుకల్పిస్తున్నామన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండి ఉమర్,సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సిహెచ్. సత్యనారాయణ,బార్ అసోసియేషన్ కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, పెన్షనర్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య,నాయకులు,బొల్లు రాంబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు,గద్దం నర్సయ్య, న్యాయవాదులు గట్ల నర్సింహారావు, యడ్లపల్లి వెంకటేశ్వరరావు,మందా వెంకటేశ్వర్లు,హేమలత, లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట ఆగస్టు 23 ప్రజా జ్యోతి**

పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, శనివారం నాడు రామన్నపేట మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో రూ. 20.00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న హై స్కూల్ ప్రహరి గోడ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మండల విద్యాధికారి గవ్వ జ్యోతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రెడ్డి, పున్న జగన్మోహన్, గురుజాల అంజిరెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్,గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, జెల్ల వెంకటేశం,రామిని రమేష్ ఎండి జమీరుద్దీన్ ఎండి అక్రమ్ ఎర్ర శేఖర్ గౌడ్ సాల్వేరు లింగం మండల మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి: తపస్ జిల్లా అధ్యక్షులు రేపాక ఉమా

**ఆలేరు, ఆగస్టు 23(ప్రజా జ్యోతి):**

సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను వెంటనే అమలు చేయాలని తాపస జిల్లా అధ్యక్షురాలు రేపాక ఉమా డిమాండ్ చేశారు. శనివారం ఆలేరు మండలంలో మండలంలోని పలు పాఠశాలలను సందర్శిం చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల ం పెద్ద ఎత్తున సభ్యత్వం తీసుకుని సంఘంలో చేరారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం



ఎన్నికల హామీ మేరకు సీపీఎస్ రద్దు చేసి, ఓపీఎస్ అమలు చేయాలి. లేకపోతే ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ చేపడతాం అని హెచ్చరించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న డీఏ, పీఆర్సీలను వెంటనే అమలు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్ధతి ద్వారా జీతాలు చెల్లించేలా ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పల్ల రామకృష్ణారెడ్డి, జిల్లా బాధ్యులు కే. సుభాషిణి, వెంకటేశ్వర్లు, దూదల వెంకటేష్, జైని వెంకటేశ్వర్, సైదారావు, మండల బాధ్యులు రాఘవరెడ్డి, కల్పన, యెద్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో ఎక్స్ ప్రెస్ రైళ్ళ ను నిలపాలి

### సిపిఎం ఆధ్వర్యంలో ఎంపీ చామలకు వినతి

**రామన్నపేట ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)**



రామన్నపేట రైల్వేస్టేషన్లో గతంలో మాదిరిగా ప్రధాన రైళ అయిన నారా యణాద్రి, పలనాడు ,డెల్టా, ఫలక్నామా ఎక్స్ ప్రెస్ రైళ్ళను ఆపి పరిసర మండల ప్రాంత ప్రయాణికుల సమస్య తీర్చాలని సిపిఎం ఆధ్వర్యంలో రామన్నపేటకు విచ్చేసిన స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ రామన్నపేట రైల్వేస్టేషన్లో ఇక్కడి ప్రాంత ప్రజలు అదేవిధంగా చౌటుప్పల్, వలిగొండ, ఆత్మకూర్, మోత్కూర్ పరిసర మండలాల ప్రజలు కేంద్రంగా చిరు వ్యాపారస్తులు ఉద్యోగస్తులు చేనేత కార్మికులు నిత్యం రైళ్లలో ప్రయాణిస్తూ ఉండే వారిని కరోనా సమయంలో ఎక్స్ ప్రెస్ రైళ్లను నిలిపివేయడంతో వాటిని పునరుద్ధరించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వెంటనే రైల్వే అధికారులతో మాట్లాడి చొరవ చూపించాలని అన్నారు.

## పార్టీ సిద్ధాంతాల కోసం నిరంతరం పోరాటం



హుజూర్ నగర్, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి): సిపిఐ పార్టీ సిద్ధాంతాల కోసం, ప్రజల హక్కుల సాధన కోసం నిరంతరం తన పోరాటం కొనసాగుతుందని సిపిఐ సీనియర్ నేత యల్లావుల రాములు అన్నారు. హుజూర్ నగర్ పట్టణానికి చెందిన యల్లావుల రాములు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా రెండోసారి ఎన్నిక కావడం ఈ ప్రాంతానికి దక్కిన గౌరవంగా ఆ పార్టీ నాయకులు, ప్రముఖులు వ్యాఖ్యానించారు. శుక్రవారం హైదరాబాదులో జరిగిన రాష్ట్ర నాలుగోవ సిపిఐ మహాసభలో యల్లావుల రాములను రెండోసారి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా యల్లావుల రాములును పలువురు అభినందించి సన్మానించారు. ఆయన నిరంతరం పోరాటం చేశారన్నారు.

## జూలూరు - రుద్రవెల్లి బ్రిడ్జి నిర్మాణం వైఫల్యంపై "బిజెపి నిరసన"



భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)

మండల ని జూలూరు-రుద్రవెల్లి వద్ద బ్రిడ్జి నిర్మాణం కొన్ని ఏళు ్లగా కాలయాపన కొనసాగుతుంది. దీంతో పోచంపల్లి మండలం పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం రోజున బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నర్వోత్తమ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ గత బీఆరెస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన వల్లే బ్రిడ్జి నిర్మాణం పనులు అసంపూర్తిగా ఉన్నాయి. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బ్రిడ్జిల నిర్మాణం వేగంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని అన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ నాగేశ్వరరావుకు బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నర్వోత్తమ్ రెడ్డి జిల్లా చేనేత సెల్ కన్వీనర్ గంజి బసవలింగం భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, యెన్నం శివకుమార్ పట్టణ అధ్యక్షులు డబ్బికార్ సాహెష్, సురకంటి రంగారెడ్డి, మండల అధ్యక్షుడు మేకల రవీందర్ రెడ్డి, మేకల చొక్కా రెడ్డి, చెరుకు వెంకటేశం, రచ్చ సత్యనారాయణ, చిట్కుల అంబదాసు, పలకాడి బసవయ్య, బీజేవైఎం శ్రీకాంత్, చంద్రహాసన్, భారత బాలరాజు, తుమ్మ లక్ష్మీనారాయణ, వనం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## సురవరం మృతి వామపక్ష ఉద్యమానికి లోటు

సంస్థాన్ నారాయణపురం,

ఆగస్టు 23, (ప్రజాజ్యోతి) : సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతి వామపక్ష ఉద్యమానికి ప్రజాస్వామ్యానికి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బచ్చునగోని బాలయ్య యాదవ్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శనివారం సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి, యువజన జాతీయ కార్యదర్శిగా పనిచేసి అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారన్నారు. 18 ఏళ్లకే ఓటు హక్కు సాధనలో కీలక పాత్ర పోషించాడు అన్నారు. నల్లగొండ పార్లమెంటు సభ్యునిగా అనేక ప్రజా పోరాటాలను దేశవ్యాప్తంగా చేపట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు వీరమల్ల యాదయ్య పల్లె మల్లారెడ్డి మాజీ సర్పంచ్ దేసిడి నరేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ రుద్ర రాములు, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు గుత్త ప్రేమ్చందర్ రెడ్డి, ఏపూరి సతీష్, అక్బర్ అలీ, మందు గుల బాలకృష్ణ, కుక్కల నరసింహ, తెలంగాణ బిక్షం, పందుల యాదగిరి, ముత్యాల అంజయ్య, పందుల వెంకటయ్య, సింగపగ మల్లయ్య, మోగుదాల సత్తయ్య, ఎర్రోళ్ల లింగయ్య, పల్లె గోపాల్ రెడ్డి, చిలువేరు పెంటయ్య, పాక జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# నేలరాలిన ఎర్రమందారం కన్నీటితో కామ్రేడ్ ఘన నివాళి

మునుగోడు, ఆగస్టు, 23,( ప్రజా జ్యోతి )

ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజరామచంద్రం మాట్లాడుతూ సురవరం ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందా రన్నారు. సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు ముగిసిన కొద్ది నిమిషాలకే తమ ఆత్మీయ నేత సురవరం మరణించిన వార్త తెలియడంతో సిపిఐ నాయకులు, పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారన్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి 1942, మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాన్‌రేవ్‌పల్లిలో జన్మించారు. ఆయన తండ్రి వెంకట్‌రామ్‌రెడ్డి. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి స్వయాన సుధాకర్‌రెడ్డికి పెదనాన్న అవుతారన్నారు. ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధ్యక్ష



ప్రధాన కార్యదర్శిగా, అనంతరం కాలంలో ఎస్ఎఫ్, వైఎఫ్ జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన నేతృత్వంలో పనిచేసిన అనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు. సురవరం సుధాకరరెడ్డి చక్కని వాగ్దాటి, విషయ స్పష్టత కలిగిన వక్త. ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణ. గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్ గా కీర్తి గడించారన్నారు.

2008 నుండి సిపిఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పనిచేసిన తదుపరి 2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పుదుచ్చేరి (2015), కొల్లాం(2018) మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకరరెడ్డి 2019 జులై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయ్యారన్నారు. సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సీపీఐ పార్టీ తరపున తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి గోస్కొండ లింగయ్య ఏం పండు దయాకర్ వన%శీ%. వెంకన్న కట్కూరి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం... పడిగాపులు

-ఉదయం 5గంటల నుంచి క్యూలో బార్లు తీరిన రైతులు

-ఒక్కసారిగా ఎగబడిన రైతన్నలు

-బహిరంగ మార్కెట్లో యూరియా కొరతే కారణం

నిడమానూరు,ఆగస్టు23(ప్రజాజ్యోతి)



:యూరియా కోసం రైతులు తెల్లవారుజామున నుంచే నిడమనూరు పిఏసిఎస్ వద్ద రైతులు బారులు తీరారు. గత పదిహేను రోజులుగా బహిరంగ మార్కెట్ లో యూరియా కొరత కారణంగా వ్యాపారులు ఇతర పెస్టిసైడ్స్ మందులకు లింకు పెట్టి కొన్ని చోట్ల యూరియాను అధిక ధరలకు అమ్ముతుండడంతో రైతులు యూరియా కోసం పిఏసిఎస్ కేంద్రాల వైపు పరుగులు పెడుతున్నారు. నిడమనూరు పిఏసిఎస్ కేంద్రం నుంచి డిడి తీసినప్పటికీ మార్క్ఫెడ్ కేటాయింపుల ప్రకారం పిఏసిఎస్ కేంద్రానికి 20 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే శనివారం నిడమనూరు పిఏసిఎస్ వద్ద యూరియా వచ్చిందని తెలుసుకున్న రైతులు మండలంలోని పరిసర ప్రాంతాల వారు ఒక్కసారిగా ఎగబడ్డారు. దీంతో నిడమనూరు ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో యూరియా కోసం వచ్చిన రైతుల నుంచి ఆందోళన వ్యక్తం కాకుండా ప్రతి ఒక్కరికి యూరియా అందించేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం ఏర్పాటు చేసి యూరియాను పంపిణీ చేయించారు. నిడమనూరు పిఏసిఎస్ సంఘానికి శనివారం 20 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని నిడమనూరు వ్యవసాయ సహాయ తెలిపారు. పిఏసిఎస్ వద్ద వద్దకు వచ్చిన ప్రతి రైతుకు రెండు బస్తాల చొప్పున యూరియాను పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గత వారం రోజుల క్రితం నేటి వరకు మండలానికి సుమారు 1300మెట్రిక్ టన్నుల యూరియా మండలానికి ఇప్పిటికే చేరింది. మండలంలో 37వేల 238 ఎకరాలు వరి సాగు,1710ఎకరాల పత్తి సాగు చేస్తున్నారు. వాటికి గాను సుమారు యూరియా 5వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా మండలానికి సుమారు 1300మెట్రిక్ టన్నుల యూరియా మండలానికి చేరింది. మరో 4700మెట్రిక్ టన్నుల యూరియా మండలానికి అవసరం ఉందని వ్యవసాయ విస్తరణ అధికారి మునికృష్ణయ్య తెలిపారు. వర్షాలు విస్తారంగా పడడంతో ఆయకట్టులో వరి నాట్లు వేస్తుండడంతో యూరియా అవసరం భారీగా పెరిగిపోయింది. దీంతో రైతులు యూరియా కోసం పరుగులు తీస్తున్నారు. సహకార సంఘానికి మరో రెండు మూడు రోజుల్లో వంద మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. వరి నాట్లు వేసి నెల రోజులు కావస్తుంది. వేసిన పంటలకు సకాలంలో మందులు వేయకపోతే దిగుబడి రాదని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

హుజూర్ నగర్ , ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహన్ అన్నారు. శనివారం స్థానిక ప్రియదర్శని డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మాదక ద్రవ్యాలను వినియోగించడం, అమ్మడం, కొనడం, నిల్వ చేయడం చట్ట విరుద్ధమన్నారు. అందుకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయి అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ బాల్య



వివాహాలు జరిపించటం చట్ట విరుద్ధమన్నారు. అందుకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయన్నారు. 18 సంవత్సరాలు నిండిన అమ్మాయి, 21 సంవత్సరం నిండిన అబ్బాయి వివాహానికి అర్హులన్నారు. బాల్య వివాహాలలో పాల్గొన్న వారికి కూడా శిక్షలు విధించబడతాయన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన మాట్లాడుతూ మైనర్ బాలికలపై లైంగిక వేధింపులను నివారించడానికి ఫోక్సో చట్టం రూపొందించబడి 2012 వ సంవత్సరం నుండి ఆది అమలులోకి వచ్చిందన్నారు. మైనర్ బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్న యావజ్జీవ కారాగార శిక్ష, ఉరి శిక్ష లాంటి కఠిన శిక్షలు విధించబడతాయన్నారు.

## సమస్యల వలయంలో హస్తినాపురం కాలనీ



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీలోని నాలుగో వార్డుకు చెందిన హస్తినాపురం కాలనీ సమస్యలకు పరాకాష్టగా మారిందని సీఐటీయూ పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రోజున పట్టణ సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో వార్డు ప్రజల సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చినుకు పడితే చాలు రోడ్డుపై నీరు నిలిచి పెద్దపెద్ద గుంటలు ఏర్పడి వాహన రాకపోకలకు విగాథం ఏర్పడిందన్నారు. వీధి స్తంభాలు తగినన్ని లేక చాలా రోజుల నుండి ప్రజలు చీకట్లోనే మగ్గుతునరన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టి వార్డు ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుగ్గ లక్ష్మయ్య, పోతగల రామచంద్రం, పెద్దల దానయ్య, నల్ల బాలయ్య, జోగు వెంకటమ్మ, నల్ల అండాలు,బుగ్గ రాములు, పోతగల నరేష్, పోతగల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ను సందర్శించిన సినీ,రాజకీయ ప్రముఖులు

### ప్రముఖులకు ఘనంగా సన్మానించిన బుద్ధవనం అధికారి రవిచంద్రులు

**నాగర్జున సాగర్ ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)**

పర్యాటక ప్రాంతం నాగార్జునసాగర్ ను శనివారం పలువురు ప్రముఖులు సందర్శించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భీమిలి నియోజకవర్గ శాసనసభ సభ్యులు,గంటా శ్రీనివాసరావు,ప్రముఖ సినీ నటులు ఒసేయ్ రాములమ్మ సినిమా ఫేమస్ యాక్టర్ అశోక్ కుమార్ లు తమ మిత్రబృందంతో కలిసి సాగర్ ని సందర్శించారు.సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జున సాగర్ ప్రధాన డ్యామ్ ను,ఎత్తిపోతల జలపాతాన్ని సందర్శించారు. అనంతరం



తెలంగాణ టూరిజం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధ వనం లోని బుద్ధ చరిత వనం, జాతకవనం,ధ్యానవనం,స్థూప వనాలను సందర్శించిన అనంతరం మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగించారు.వీరికి బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రులు ఘనంగా స్వాగతం పలికి బుద్ధవనం కండువాలతో సత్కరించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ సాగర్ డ్యాం వివరాలను,బుద్ధవనం విశేషాలను వివరించారు.వీటితోపాటు రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ అబ్బాస్, తిరుమలగిరి సాగర్ ఎస్సై వీరశేఖర్. తదితరులు ఉన్నారు.



## ప్రజల బాగోగులను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య



**నార్కట్ పల్లి, ఆగస్టు 23 ( ప్రజా జ్యోతి ):**

నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పట్టణ కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలు రోజురోజుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. సీజనల్ వ్యాధులు విపరీతంగా వ్యాపిస్తున్నా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చేతులు ముడుచుకొని కూర్చుంటోందన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపించి, ప్రతి పట్టణంలో, ప్రతి గ్రామంలో చెత్తను తరలించే వాహనాలు, డ్రైనేజీ శుభ్రపరిచే సిబ్బంది, దోమల నివారణకు స్ప్రేలు, మందులు అందుబాటులో ఉండేవాని అన్నారు.సీజనల్ వ్యాధులు వస్తే ముందే అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహించేవాళ్ళమని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో అప్పటి కేసీఆర్ గారి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చేదని,కేసీఆర్ గారి హయాంలో శానిటేషన్ కోసం ప్రత్యేక నిధులు కేటాయించారని.కానీ నేడు రాష్ట్రంలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల బాగోగులను గాలికి వదిలేసి వదిలేసి అధికారం దాహాన్ని తీర్చుకుంటుందని వాపోయారు.చెత్త కుప్పలు తొలగించకపోవడం వల్ల ప్రతి వీధి దుర్వాసనతో నిండిపోయిందని,డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంతో వర్షాలు పడగానే నీరు నిలిచి దోమల పెరుగుదలకు కారణమవుతోందని,గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి వనరులు కలుషితమవడంతో చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు జలుబు, జ్వరం, చర్మవ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు.ఆసుపత్రుల్లో పరిస్థితి అయితే మరింత దారుణంగా మారిందని,ప్రాథమిక మందులు కూడా హాస్పిటల్ లో అందుబాటులో లేవని, ఇది కేవలం ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమని, ప్రస్తుత ప్రభుత్వం తమ అధికార పోరాటాలు, పదవుల పంచాయితీలు, వర్గపోరాటాలకే ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాలు మాత్రం కాంగ్రెస్ నాయకులకు పట్టడం లేదన్నారు.సీజనల్ వ్యాధులు పెరిగిపోతున్నా, ఒక్క అవగాహన కార్యక్రమం కూడా చేయలేదం లేదని,ఇదేనా ప్రజా పాలననా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యమా? అన్నారు.వైద్యారోగ్య శాఖ మంత్రి పేపర్లు, టీవీలలో ప్రకటనలకే ప్రాధాన్యమిస్తున్నారు తప్ప ఒక్క ఆసుపత్రిని కూడా సందర్శించిన దాఖలాలు లేవన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా మేల్కొని ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ యస్ పార్టీ రైతు సంఘం అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి,మాజీ ఎంపీటీసీష చిరుమర్తి యాదయ్య, కొండూరు శంకర్, దుబ్బాక శ్రీధర్,దోసపాటి విష్ణు, సైదులు,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వఏరియా ఆసుపత్రిలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎంపీ

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

### గత ప్రభుత్వం అలసత్వం వల్లనే అభివృద్ధి వెనుకబడింది

### త్వరలో ఆసుపత్రి నూతన భవనానికి శ్రీకారం

### భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట ఆగస్టు 23 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చేతుల మీదుగా ప్రారంభించారు, స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బాధితులకు అందజేశారు, ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అలసత్వం వల్లనే అభివృద్ధి చెందలేదని, కమిషన్లకు కక్కుర్తి పడి ఈ రాష్ట్రాన్ని దోచుకోతిన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే నేడు అభివృద్ధి వైపుగా దూసుకు వెళ్తున్నామని ప్రతి గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని పేదవాడి కలలు కాంగ్రెస్ పాలనలోనే సహకారం అవుతున్నాయని, అతి త్వరలోనే శిథిలావస్థలో





ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రమాదంలో ఉందని త్వరలోనే నూతన భవనాలు కావాలని ఆరోగ్యశాఖ మంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని 100 పడకల ఆసుపత్రికి ప్రయత్నం చేస్తానని ఈ ప్రాంత అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడు లాగా పని చేస్తూ ప్రభుత్వం చేసే పథకాలను ప్రజలకు వివరించాలని అలా చేసినప్పుడే ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలలోకి క్షేత్రస్థాయిలో వెళ్తాయని ఈ సందర్భంగా అన్నారు, రామన్నపేట పాత నియోజకవర్గం కాబట్టి ప్రధానంగా రామన్నపేట ఎంతో అభివృద్ధి కావాల్సిన అవసరం ఉంది కాబట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా అన్నారు, వేముల వీరేశం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వ కాదు చేతల ప్రభుత్వమని ఆ రకంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో ఈ ఆస్పత్రిని అభివృద్ధి చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజిరెడ్డి, పున్న జగన్మోహన్, గంపల రామచంద్ర రెడ్డి, బత్తుల కృష్ణ, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఏంటి రెహార్, మాధురి జ్యోతి, గుప్త నర్సిరెడ్డి, అప్పం లక్ష్మీ నర్సు, గోదాసు పృథ్వీరాజ్, జెల్ల వెంకటేశం, వనం చంద్రశేఖర్, పెద్ద గోని వెంకటేశం, ఎండి జమీరుద్దీన్, రామిని రమేష్,ఎండి అక్రమ్ ,ఎర్ర శేఖర్ గౌడ్, కోట సుధాకర్, లవణం సాయి, తదితరులు పాల్గొన్నారు.

# పనసం స్వాతి జ్ఞాపకార్థంగా 40000-/ రూపాయల విలువ గల గ్రంథాలయ సామాగ్రి బహుకరించిన: పూర్వ విద్యార్థులు



నార్కట్ పల్లి, ఆగస్టు 23 ( ప్రజా జ్యోతి)

మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు 2015బి2016 బ్యాచ్ వారు తమ క్లాస్ మేట్ కీర్తిశేషులు" పనసం స్వాతి జ్ఞాపకార్థంగా 40000-/ రూపాయల విలువ గల గ్రంథాలయ సామాగ్రిని బహుకరించారు.ముఖ్య అతిథిగా నార్కట్ పల్లి సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దగ్గుల క్రాంతి కుమార్ విచ్చేసి గ్రంధాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 2015-2016 విద్యార్థులను తమ క్లాస్ మేట్ జ్ఞాపకార్థకంగా పాఠశాలకు గ్రంథాలయ సామాగ్రిని బహుకరించడం అభినందనీయమైనదని తెలిపారు. పాఠశాల విద్యార్థులు కూడా గంజాయి, చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని కోరారు, ప్రతిరోజు గ్రంథాలయానికి వెళ్లి వార్తాపత్రికలు, కథల పుస్తకాలు, చదివి పఠానశక్తిని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్నత స్థాయికి వెళ్లాలంటే విద్య ఒక్కటే మార్గంగా తెలిపారు. కష్టపడి చదువుకోవాలి అందుకు గ్రంథాలయమి ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా క్రీ "శే" పనసం స్వాతికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు 2015-2016 పూర్వ విద్యార్థులు స్వాతి తో గల తమ అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. వెంకటేశం, పనసం ప్రభాకర్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్,శిరబోయిన రాజు యాదవ్,గ్రామ యువత %దీ% గణేష్, పాఠశాల చైర్మన్ మణెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు సురవరం సుధాకర్ రెడ్డి.. మండల సిపిఐ కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య

గుండాల ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):

పేద ప్రజల కోసం, కార్మికులు కర్షకుల కోసం నిరంతరం పోరాడినాడు పేదవాడి గుండెల్లో గూడు కట్టుకున్న ఎర్రమందారం సురవరం సుధాకర్ రెడ్డి అని గుండాల మండల సిపిఐ కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ సభ్యుడి నుండి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని గుర్తు చేశారు. పేద ప్రజల కోసం కార్మికులు, కర్షకుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు నల్గొండ ఎంపీగా కొనసాగారని, నల్లగొండలో ఫ్లోరైడ్ సమస్యలను పార్లమెంట్లో గళం విప్పిన మహనీయుడు అని అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి తుది శ్వాస ఉన్నంత వరకు పేద ప్రజల కోసం పోరాడిన మహనీయుడన్నారు. సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు చిత్రపటానికి పూలమాలవేసి సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు పి సత్యనారాయణ జి మోహన్ రెడ్డి స్వామి జోసఫ్ మాజీ సర్పంచ్ సంగీ బాలకృష్ణ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు



# పెద్దాపురం ఉపాధ్యాయురాలు అక్రమ డిప్యూటేషన్ ఉపసంహరించుకోవాలి

టీ.ఎస్ యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నరసింహ

నాంపల్లి, ఆగస్టు,23(ప్రజా జ్యోతి)



:గత కొన్ని రోజులుగా అక్రమంగా మండలంలోని నర్సింలగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తన విధులకు ఎగనామ పెట్టి జీ.వో నెంబర్. 25 కు వ్యతిరేకంగా మునుగోడు మండలంలోని పులిపలుపుల పాఠశాలకు అక్రమంగా అనారోగ్యం పేరుతో డిప్యూటేషన్ వేయించుకు న్నారని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నరసింహ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దాపురం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలును డిప్యూటేషన్ పై పక్క మండలానికి పంపించారని మండిపడ్డారు.ఆ ఉపాధ్యాయురాలు సేవలు పెద్దాపురంలో అవసరమన్నార ు.విద్యార్థులు లేని చోట నిబంధనలకు విరుద్ధంగా, ఉపాధ్యాయుల యొక్క సొంత ప్రయోజనాల కోసం వారికి దగ్గరగా ఉన్న చోటును రాజకీయ నాయకుల ప్రమేయంతో వేయడం అనేది విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడమే అవుతుందని, వెంటనే జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే స్పందించి అక్రమ డిప్యూటేషన్ వెళ్లిన వారిని తిరిగి పాఠశాలకు పంపించాలని విద్యార్థుల మరియు తల్లిదండ్రుల కోరికను నెరవేర్చాలని వారు జిల్లా అధికారులను కోరారు. కార్యక్రమంలో నాంపల్లి మండలం బాధ్యులు జింకల సత్యనారాయణ, కస్పరాజు వారు పాల్గొన్నారు.

# అత్యధికంగా విద్యార్థులు చేరిన ప్రభుత్వ పాఠశాలలకే

సొంత నిధులు ఖర్చు చేస్తా ప్రకటన చేసిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

మునుగోడు, ఆగస్టు, 23, (ప్రజా జ్యోతి)




మండనల్లగొండ జిల్లా పర్యటనలో బాగంగా %వీూాా% మునుగోడు కు విచ్చేసిన గౌరవ %మీూజ% పింగళి శ్రీపాల్ రెడ్డి గారు ఈ పాఠశాలలో ఈ సంవత్సరం నూతనంగా చేరిన 206 మంది విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది.నల్లగొండ జిల్లా పర్యటనలో బాగంగా %వీూాా% మునుగోడు కు విచ్చేసిన గౌరవ %మీూజ% పింగళి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి మరియు ఉపాధ్యాయుల శ్రేయస్సు కై నిరంతరం ప్రయత్నం చేస్తానని తెలియజేస్తూ మునుగోడు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగినందుకు ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షగౌడ్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ మిత్రులకు ధన్యవాదములు తెలియజేశారు అదేవిధంగా పాఠశాల రెండు తరగతి గదులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం నీకి విచ్చేసిన పెద్దలకు శాలువతో ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి క్రమశిక్షణ సంఘం రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి నరసింహారెడ్డి, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కాలం నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి మేకల జైనారెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు సుంకరి బిక్షం గౌడ్, పత్రిక సబ్ ఎడిటర్ గాద వెంకటరెడ్డి,మాజీ ప్రధాన కార్యదర్శి బసిరెడ్డి రవీందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కళావతి,మునుగోడు మండల అధ్యక్షలు సయ్యద్ యూసుఫ్ పాషా, ప్రధాన కార్యదర్శి మేకల అన్నేపు రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నేర్మట గ్రామంలో కాబోయే సర్పంచ్ ఎవరు...?

ఊహించని వ్యక్తి సర్పంచ్ అవుతారని ఆ వ్యక్తి ఎవరో వేచి చూడాల్సిందే..?

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే వారికి సర్పంచ్ పదవి కట్టబెడతారా..?

నిత్యం ప్రజా పోరాటాల్లో ముందుండే నాయకుని ఎన్నుకుంటారా...?

చండూరు ఆగస్టు 23 ( ప్రజా జ్యోతి):



చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ఆ సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ముందుండి పోరాడుతుంటారు. ఈ గ్రామంలో ఎస్సీ కాలనీలో ఇండ్లపైన కరెంటు మెయిన్ లైన్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని తెలిసి పరిష్కారం అయ్యేంతవరకు ఆ వ్యక్తి ముందున్నారు. ప్రాథమిక ఉన్నంత పాఠశాల పాఠశాల గ్రౌండ్ మరొకరు కబ్జా చేస్తున్నారని ఆ భూమిని పాఠశాలకు చెందే విధంగా గతంలో కోర్టు తీర్పు ప్రకారం ఆ భూమిపై పోరాటం కొనసాగించారు. కానీ కొంతమంది అతనిపైన లేని పోని ఆరోపణలు చేసి బద్నాం చేసే ప్రయత్నం చేశారు. అయన గాని ఈ గ్రామంలో ఏ సమస్యలు ఉన్నాయో వాటికి పరిష్కారం కావాలని ముందుండి పోరాడుతుంటారు. ఈ గ్రామంలోని రోడ్డు సమస్యలు, మురికి కాలువల నిర్మాణం చేపట్టాలని, ఆ పనులకు అవసరమైన నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో నిరుపేదలకు రాకుండా అనర్హులకు ఇస్తున్న సమాచారాన్ని తెలుసుకొని ఇల్లు లేని నిరుపేదలను ఏకం చేసి మండల రెవెన్యూ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అంతటితో ప్రభుత్వ అధికారులు వెంటనే రీ సర్వే చేసి మరొక లిస్ట్ పంపాలని ఆదేశించడంతో మొట్టమొదటి లిస్టు క్యాన్సల్ కావడంతో రెండవ లిస్టులో కొంతమంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా ఆయన చేసిన పోరాటం మరువలేనివి. ఆ వ్యక్తికి మాత్రం ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఇల్లు మాత్రం రాలేదు. ప్రజా పోరాటాలు చేస్తున్న వ్యక్తికి ఇల్లు రాలేదంటూ, మరి సామాన్య పేదవారికి ఇల్లు ఎలా వస్తుందని ఆ గ్రామములో గుసగుసలు లేకపోలేదు. ఈ గ్రామంలో పేదలకు ఏ పని కావాలన్నా తన కుటుంబాన్ని లెక్కచేయకుండా ఎప్పుడు జనం మధ్యలో తిరుగుతూ ప్రజల కోసం నిత్యం పోరాడుతుంటారు. ఈ గ్రామంలో విద్యార్థులు, ప్రజలుబస్సు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ గ్రామానికి బస్సు రావాలని ఆయన మనసులో గట్టిగా అనుకున్నారు. అనుకున్న విధంగా కరోనా సమయంలో ఈ గ్రామానికి బస్సు వచ్చే విధంగా ఆయన చేసిన కృషి అంతా ఇంతా కాదు. ఈ గ్రామంలో ఆయన ఒక వార్డు మెంబర్ కూడా ఏనాడు పోటీ చేయలేదు. కానీ ఈ గ్రామ ప్రజలందరూ ఇలాంటి వ్యక్తి సర్పంచ్ అయితే మన గ్రామం బాగుపడుతుందని ఈ గ్రామ ప్రజల్లో సందేహం లేకపోలేదు. కానీ ఆ వ్యక్తి ఆర్థికంగా చాలా పేదవారు. డబ్బుంటే మాత్రం అందరి కంటే ముందు గెలిచేవాడని ప్రజల మనసులో లేకపోలేదు. ఆ గ్రామ ప్రజలు మాత్రం ఇతనికి ఓటు వేస్తే సేవ చేస్తారని నమ్మకం ఉందని కొంతమంది అభిప్రాయపడుతున్నారు. ఈ గ్రామంలో ప్రజా సమస్యలతో ముందుండి పోరాడుతూ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడం వలన అభివృద్ధితోపాటు ప్రజా సమస్యలు పరిష్కారం కావు. గ్రామానికి పెద్ద గ్రామ సర్పంచ్. గ్రామ సర్పంచ్ లేకపోతే గ్రామ సమస్యలు "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే" అన్నచందంగా మారుతుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే విధంగా చొరవ చూపాలని ఆ గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఉచిత శిక్షణకై దరఖాస్తులు



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)**

మండలంలోని జలాల్ పూర్ లోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో నిరుద్యోగ యువతీయువకులకు ఉచిత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ చైర్మన్ డాక్టర్. ఎన్. కిషోర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ హార్డ్వేర్ సెల్ ఫోన్ మరియు ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్, సీసీటీవీ టెక్నీషియన్, టైలరింగ్ ఎంబ్రాయిడరీ జర్దోజి కిల్డ్ బాగ్స్ మేకింగ్, ఎలక్ట్రిషన్ సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ సర్వీస్ అడ్వాన్స్డ్ వెల్డర్ శిక్షణ ఇస్తామని దరఖాస్తుకు చివరి గడువు 03.09.2025 కావున నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో గణేష్ పూజ సామాగ్రి దాతాగా కంచర్ల సందీప్ సమాజ సేవ భావంతో పలు కార్యక్రమాలకు ముందుంటూ



**మునుగోడు, ఆగస్టు, 23, (ప్రజా జ్యోతి )**

శ్రీ శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలో బాగంగా మునుగోడు పట్టణ కేంద్రంలోని స్థానిక ఐ కాన్ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో నిలపెట్టె గణేష్ నవరాత్రుల ఉత్సవ సందర్భంగా కంచర్లసందీప్ పూజ సామాను వారికి అందచేయడం జరిగింది ఐ కాన్ స్టార్ యూత్ కమిటీ సభ్యులు యాట గణేష్ వేట మధు తదితరులు పాల్గొన్నారు

# మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళి

నాంపల్లి, ఆగస్టు,23(ప్రజా జ్యోతి): సీపీఐ పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి, నల్లగొండ జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి బాధాకరమని సీపీఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, మండల సహాయ కార్యదర్శి నేతల రాజు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి పేద ప్రజల కోసం అలుపెరుగని ఎన్నో పోరాటాలు చేశారని, పేదల కోసమే బ్రతకారని అన్నారు. ఆయన మృతి పార్టీకి, ప్రజలకు తీరని లోటు అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బుడిగపాక జగన్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు, మండల కార్యవర్గ సభ్యులు కోరి సత్తయ్య, నేరెళ్ల సైదయ్య, మొగుదాల సైదమ్మ, గిరి స్వామి, కోర అంజయ్య, అబ్బనబోయిన వెంకటయ్య, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# బిసి రిజర్వేషన్ల పెంపునకు 25న సత్యాగ్రహ దీక్ష

## -బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ



**మునగాల ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):-**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నట్టు బీసీ యువజన సంఘం కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్ తెలిపారు. మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశపరిచి, బిసి రిజర్వేషన్ల అమలుకు ప్రత్యా మ్నాయ నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగించి, రాజ్యాంగంలోని 246 డి6 టి6 ప్రకారం స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లను పెంపునకు జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు..రాజకీయ పార్టీలు సిద్ధాంతపరమైన విభేదాలతో వాస్తవాలు మాట్లాడ కుండా రాజకీయ ఘర్షణ వైఖరితో కేంద్రాన్ని విమర్శిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఇది సరికాదన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండు బిసి బిల్లులు గవర్నర్ ఆమోదించడం కానీ, తిరస్కరించడం కానీ చేయలేదన్నారు. కోర్టులు కూడా బిసి రిజర్వేషన్కు వ్యతిరేకంగా ఉన్నాయనే వాదన కూడా వినపడుతుందని, అలా అయితే, దీనిపై న్యాయ పోరాటం చేయాల్సిందేనన్నారు. 42శాతం బిసి రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్ని కలు నిర్వహించనిపక్షంలో యుద్ధం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అమరగాని వంశీ, మండవ వీరబాబు, రెస్ సైదులు బీసీ నాయకులూ తదితరులు పాల్గోన్నారు

# వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్**

**వినాయక చవితి ఉత్సవాలకు జిల్లాలో డి.జె ఏర్పాటుకు అనుమతులు లేవు**

**ప్రజలకు, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా విగ్రహాలను రోడ్డు కు ఇరుపక్కల ప్రతిష్టించుకోవాలి**

**సోషల్ మీడియా పై ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు**

**ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు వారి సూచనలు పాటిస్తూ సహకరించాలి**

**నల్గొండ ఆగస్టు 23(ప్రజా జ్యోతి)**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు నల్లగొండ జిల్లాలో శాంతియుత వాతావరణం నడుమ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజలను శనివారం ఒక ప్రకటనలో కోరారు. నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ వినాయక మండపల వద్ద గాని, ఊరేగింపులకు గాని డి జేలు ఏర్పాటు చేయకూడదన్నారు. గణేష్ విగ్రహాల వద్ద నిర్వాహకులు స్పీకర్లను తక్కువ సౌండ్తో రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలన్నారు. మండప నిర్వాహకులు ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా విగ్రహాలను రోడ్డుకు ఇరుపక్కల ప్రతిష్ఠించుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో ఇతర మతాల వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవని, సోషల్ మీడియాపై ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండప నిర్వహుకులు అవసరమైన అన్ని శాఖల అనుమతులు తీసుకోవాలన్నారు. వినాయక విగ్రహాల ఏర్పాటు చేయుటకు నిర్వాహకులు ‌నవఇ.ష్ట్రఎ% నందు వివరాలు పొందుపరిచి అప్లికేషన్ను సంబంధిత పోలీస్ స్టేషన్లో అందజేయాలన్నారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు వారి చూచనలు పాటిస్తూ సహకరించాలని పేర్కొన్నారు. ఆలాగే గణేష్ మండప నిర్వాహకులు పాటించాల్సిన నిబంధనల గురించి ఎస్పీ మాట్లాడుతూ..మండపం ఏర్పాటు చేయు స్థలం వారి యాజమానుల మరియు విద్యుత్ శాఖ అనుమతులు తీసుకోవాలి. మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి .ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి గణేష్ మండపంలో 24 గంటలు ఇద్దరు వాలంటీర్ ఉండే విధంగా చూసుకోవాలని ఎస్పి పేర్కొన్నారు. అదే విధంగా గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, నిషేధంప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు విధిగా ఏర్పాటు చేసుకోవాలి. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి అని ఎస్పీ తెలిపారు.

# సాగర్ ప్రాజెక్టుకు భారీగా పరుగులు తీస్తున్న కృష్ణమ్మ జల సవ్వడి

**ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 4,40,686,క్యూసెక్కులు,**

**ప్రాజెక్టు26 క్రస్ట్ గేట్ల ద్వారా,3,61,322 లక్షల క్యూసెక్కులు**

**584.60 అడుగులకు చేరుకున్న ప్రాజెక్టు నీటిమట్టం**

**సాగర్ ప్రాజెక్టు వద్ద పర్యాటక్కుల పరవాసం**

**నాగార్జునసాగర్ ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది,శనివారం సాయంత్రానికి,ప్రాజెక్టు,ఇన్ ఫ్లో 4,40,686,క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు కొనసాగుతుంది,ఈ నేపథ్యంలో ప్రాజెక్టు అధికారులు,ఔట్ ఫ్లో,413,973, క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది, 26 ప్రధాన రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా,నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు,క్రస్ట్ గేట్ల ద్వారా 3,61,322, క్యూసెక్కుల,నీరు కొనసాగుతుంది,26 గేట్లు 10 అడుగులు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం 584.60 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 296.2810,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 9,019, క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 7518,క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 33414,క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా 2400,క్యూసెక్కులు ,ల్ఎల్సీ నుంచి 300 క్యూసెక్కులు నీరు విడుదల చేస్తున్నారు.

**పర్యాటకుల పరవశం**

నాగార్జునసాగర్ లో భారీగా పర్యాటకుల సందడి నెలకొంది నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేయడంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి పర్యాటకులు తరలివచ్చారు,ఈ సందర్భంగా కృష్ణమ్మ జలధార అద్భుత జరదృశ్యాలు చూసి తిలకిస్తున్న పర్యాటకులు,ఈ నేపథ్యంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు వ్యూ పాయింట్, శివాలయం మీదుగా జల విద్యుత్ కేంద్రం వరకు,మరియు,న్యూ బ్రిడ్జి,ప్రాంతాలలో పర్యాటకులు వారి సెల్ ఫోన్ లల్లో ప్రాజెక్టు కృష్ణమ్మ అద్భుత దృశ్యాలను సెల్ఫీలు దిగుతూ,ఆ చిత్రాలను బంధించారు సందడి నెలకొంది,



# మార్వాడి గో బ్యాక్ మూమెంట్ కు మా మద్దతు

**మాదిగ చేసి జిల్లా అధ్యక్షులు కురుపాటి సుదర్శన్**

**చండూరు ఆగస్టు 23 ( ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్రంలో మార్వాడి గుజరాతిల ఆగడాలు మితిమీరిపోయి తెలంగాణ ప్రజల్ని బెదిరించి కొట్టే స్థాయిలో విర్రవీగడాన్ని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కురుపాటి సుదర్శన్ తీవ్రంగా తప్పుపట్టారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మార్వాడి గుజరాత్ గో బ్యాక్ మూమెంట్ చేపట్టిన తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకుడు ఎస్సీ కార్పొరేషన్ తొలి చైర్మన్ డాక్టర్ పిలమర్తి రవి చేపట్టిన ఉద్యమానికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.తొందర్లోనే రాష్ట్ర మూమెంట్ నాయకులను కలిసి జిల్లా మండల నియోజకవర్గ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి మార్వాడి గోబ్యాక్ మూమెంట్లో క్రియాశీలక పాత్ర పోషిస్తామని తెలిపారు.

# పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం.



**రామన్నపేట ఆగస్టు 23 ప్రజా జ్యోతి.**

రామన్నపేట పట్టణ కేంద్రంలో కామ్రేడ్ సూరవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నకరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి , గంగుల రాజి రెడ్డి ,బత్తుల కృష్ణ గౌడ్ , సిపిఐ మండల అధ్యక్షులు ఉట్కూరి నరసింహ్మా, వీరమల్ల వెంకటయ్య, వనం నరసింహ, మనసు రెల్లి,పున్న జగన్మోహన్, గోదాసు పృథ్వీరాజ్, జమీరుద్దీన్, ఎండి రేహాన్, గుత్తా నర్సిరెడ్డి, పిట్ట వెంకట్ రెడ్డి జిల్లా వెంకటేష్,వనం, చంద్రశేఖర్, రామిని రమేష్ ,కునూరు కృష్ణ గౌడ్, ఎర్ర శేఖర్, అక్రమ్, కేశవ్ దాస్ వెంకటేష్, అసలం బేగ్, సాల్వేరు లింగం, లెంకెల ప్రవీణ్, రాపోలు ఉపేంద్ర, మాధవరావు సిందే, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడకు మందకృష్ణ మాదిగ రాక

**-ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ**

**మునగాల ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండలపరిధిలోని కలకోవ గ్రామంలో ఈనెల 31న కోదాడలో(ఆర్.ఎస్. వి.)ఫంక్షన్ హాల్ నందు జరిగే వృద్ధులు, వికలాంగులు వితంతువులు,చేయూత పెన్షన్ దారుల మహాగర్జన సభను విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని, కావున మండలంలో ఉన్న అన్నిగ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాగర్జన సభను విజయవంతంచేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి.. డిఎస్పీ శివరాం రెడ్డి



**డీజే కు అనుమతి లేదు**

**నల్లగొండ పట్టణ శాంతి సంఘం సభ్యులతో సమావేశం**

**మండపం వద్ద కొత్త వస్తువులు,బ్యాగ్ లు ,బ్రీఫ్ కేసులు,బొమ్మల ను గుర్తించి చూడాలి**

నల్గొండ ఆగస్టు 23(ప్రజా జ్యోతి)

రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఉద్దేశించి, నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్,ఆదేశానుసారం, నల్లగొండ సబ్ డివిజన్ డిఎస్పి కె శివరాం రెడ్డి నల్గొండ పట్టణంలోని శాంతి సంఘం సభ్యులతో, గణేష్ నిర్వాహకులతో పట్టణ కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్లో శాంతి సంఘ సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడుతూ.. నల్లగొండ పట్టణ ప్రజలు గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, అదేవిధంగా గణేష్ మండప నిర్వాహకులకు ఈ క్రింది సూచనలు పాటించాలి.గణేష్ ఏర్పాటు వివరాలను ఆన్లైన్ చేసుకోవాలి గణేష్ మండపం వద్ద మైక్ సెట్ ల సౌండ్ వల్ల ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి. అలాగేమండపాలను రోడ్డు మధ్యలో కాకుండా కాలనీలలోని ఖాళీ ప్రదేశంలో పెట్టుకోవడం వల్ల ఇతరులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుంది.అగ్నికి కారణమగు వస్తువులు ఉండకుడదు మండపాన్ని మూయుటకు ముందు ప్రతి రాత్రి, విగ్రహం వద్ద వెలిగించివున్న నూనె దీపాల విషయములో తగు జాగ్రత్తలు తీసుకోవాలి.లేనిచో దీపం క్రిందపడి అగ్ని ప్రమాదం జరిగే అవకాశమున్నది అని గమనించాలి.అదే విధంగాగణేష్ మండపం వద్ద కొత్త వస్తువులు గాని, బ్యాగ్ లు గాని, బ్రీఫ్ కేసులు గాని, బొమ్మలు తదితర అనుమానాస్పద వస్తువులను గుర్తించి చూడాలి. అట్టి వస్తువుల్లో ప్రేలుడు పదార్థాలు ఉండే అవకాశం ఉంది. అందువలన మండప నిర్వాహకులు ప్రతి రోజు మండపాన్ని సోదా చేసి వాటి విషయమై పరిశీలించి, ఏదైనా అవసరమున్నచో వెంటనే సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి గాని తెలియచేయగలరు.మండపం వద్ద ఇసుక బస్తాలను,నీటి బకెట్లను అగ్ని నిరోధకంగా ఉంచాలి.రాత్రి సమయంలో ఇద్దరు మండపం వద్ద ఖచ్చితంగా ఉండాలి అని డిఎస్పి అన్నారు. అనంతరం పీస్ కమిటీ సభ్యులు ఇచ్చిన సూచనలను, సలహాలను గణేష్ మండప నిర్వాహకులు పాటించాలని సూచించారు.ఇట్టి సమావేశంలో నల్గొండ ఆర్ డి ఓ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. గణేష్ నిర్వాహకులకు తగు సూచనలు ఇస్తూ, భక్తులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని డిపార్ట్మెంట్స్ తో సమన్వయము చేస్తూ, జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నల్గొండ టూ టౌన్ సిఐ రాఘవరావు, నల్గొండ ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య, నల్గొండ వన్ టౌన్ ఎస్సై గోపాలరావు, నల్గొండ టూ టౌన్ ఎస్సై సైదులు, నల్గొండ రూరల్ ఎస్సై సైదా బాబు, మున్సిపల్ కమిషనర్ , గ్రంథాలయ ఛైర్మెన్ హఫీజ్ ఖాన్, అబ్బగోని రమేష్, లక్ష్మయ్య, ఖలీం, హాశం , వీరెల్లి చంద్ర శేఖర్, కర్నాటి యాదగిరి, కౌన్సిలర్స్ అదేవిధంగా నల్గొండ పట్టణ పీస్ కమిటీ సభ్యులు, గణేష్ మండప నిర్వహకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత



**ప్రమాదాల నివారణకై మిషన్ త్రిబుల్ ఆర్ కార్యక్రమం ద్వారా అవగాహన సదస్సు..**

**ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలి**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్గొండ ఆగస్టు 23(ప్రజా జ్యోతి)**

రోడ్డు ప్రమాదాల నివారణకు మిషన్ త్రిబుల్ ఆర్ (రోడ్డు సేఫ్టీ,రోడ్డు రూల్స్,రోడ్డు రెస్పాన్సుబులిటీ) కార్యక్రమం ద్వారా నార్కట్ పల్లిలో మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి మాట్లాడుతూ.. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా,రోడ్డు నియమాలు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని అన్నారు. నార్కట్ పల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి , కామినేని హాస్పిటల్, ఏపీ లింగోటం, గోపాలయపల్లి ప్రాంతాల్లో తరచూ ప్రమాదాలు జరుగు ప్రదేశాలు గుర్తించి సంబంధిత అధికారుల సమన్వయంతో జీబ్రా క్రాసింగ్, రంబుల్ స్టిక్స్,సెంట్రల్ లైటింగ్, కాన్వేజ్ సేఫ్టీ మిర్రర్ లాంటి తగు నియత్రణ చర్యలు తీసుకోవడం జరిగిందనీ తెలిపారు.ప్రమాదాలు ఎక్కువగా అతివేగం నడుపుట,హెల్మెట్, సీట్ బెల్ట్, మద్యం సేవించే వాహనాలు నడుపుతూ అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు.వాహనాలు నడిపే సమయంలో తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడి కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని వాహనాలను నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని అన్నారు. వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు.ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ వాహనాలకు సంబంధించిన అన్ని సరైన పత్రాలు తమ వెంట ఉంచుకోవాలి అన్నారు.మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు కావలసిన తగు చూచనల పైన గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రమాదాల నివారణకు విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు ప్రమాదాలకు గల కారణాలు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ప్రమాదాల జరిగినప్పుడు తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి సిఐ నాగరాజు,నార్కట్ పల్లి ఎస్సై క్రాంతి, డి.టి.ఆర్బి ఇంచార్జ్ రిటైర్డ్ సీఐ అంజయ్య, గ్రామ ప్రజలు విద్యార్థులు ఆటో డ్రైవర్లు,లారీ డ్రైవర్లు ఇతరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రం అందజేత.

**రామన్నపేట ఆగస్ట్ 23 ప్రజా జ్యోతి.**

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ సిపిఎస్ విద్రోహ దినం సందర్భంగా టి పి యు ఎస్ తపస్ రామన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానిక రామన్నపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగుల పాలిట శాపంగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని రాష్ట్ర శాఖ పిలుపు మేరకు వినతి పత్రం ఇవ్వనైనది .ఈ కార్యక్రమం లో టి పి యు ఎస్ జిల్లా నాయకులు సప్పిడి సేనారెడ్డి ,బొడ్డుపల్లి రాములు ,పసుపులేటి శ్రీనివాసులు, గడ్డం శ్రీనివాసరెడ్డి ,గడ్డం శ్రీనివాస్ ,మండల శాఖ అధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు ,ప్రధాన కార్యదర్శి జూలు నవీన్ మరియు విశ్రాంత ఉపాధ్యాయులు వనం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

